జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 31 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 326 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దానం అనర్హతపై స్పీకర్ విచారణ

**కౌశిక్‌రెడ్డి పిటిషన్ ఆధారంగా క్రాస్ ఎగ్జామిన్ సమయం కోరిన బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి**

**18న విచారణకు హాజరు కావాలని గడువు**

హైదరాబాద్,జనవరి30 (ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపు కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే

మిగతా1 2లో..

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

**5లక్షలు తీసుకుంటుండగా పట్టివేత**

బెంగళూరు,జనవరి30(ప్రజాజ్యోతి): లంచం తీసుకుంటున్న ఘటనలు ఇటీవల చాలా పెరిగిపోయాయి. కిందిస్థాయి ఉద్యోగి నుంచి

మిగతా 2లో..



# లక్షలాదిగా భక్తజనం

## జనసంద్రమైన మేడారం

**భారీగా తరలివచ్చిన భక్తులు**

- క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ
- వెదురు కర్రలే దైవాలుగా.. గద్దెలే గర్భగుడులుగా..
- కోట్లాది హృదయాలను ఏకంచేస్తున్న జాతర
- మేడారం మహా జాతరకు ప్రముఖుల రాక
- గవర్నర్, డీజీపీ, మంత్రుల దర్శనాలు



ములుగు,జనవరి 30(ప్రజాజ్యోతి): మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు

మిగతా 12లో..

## తెలంగాణ నీటి ప్రయోజనాలను

# వదులుకోం

- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై చర్చేలేదు
- హరీష్ రావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్
- బీఆర్ఎస్‌పై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ
- పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును తొలగించాలి

## కమిటీ ముందు తెలంగాణ డిమాండ్

హైదరాబాద్,జనవరి 30(ప్రజాజ్యోతి): కేంద్ర జలసంఘం చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో

మిగతా 2లో..



## తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

- చంద్రబాబుతో దోస్తీతో ఏపీకి లైన్‌క్లియర్
- నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్
- ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు




హైదరాబాద్,జనవరి 30(ప్రజాజ్యోతి): ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ

మిగతా 2లో..

## హార్వర్డ్ వర్సిటీలో సీఎం రేవంత్ శిక్షణ

### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో


మిగతా 12లో..



## మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

**రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని**

**మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు**



న్యూఢిల్లీ,జనవరి30(ప్రజాజ్యోతి): మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా

మిగతా 12లో..

## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

**వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ**

**అత్యధికసార్లు ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా ఘనత**



న్యూఢిల్లీ,జనవరి 30(ప్రజాజ్యోతి): నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ

మిగతా 12లో..

## ఎడ్ సెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్, జనవరి30(ప్రజాజ్యోతి): టి-సాట్ నెట్వర్క్ ఛానళ్ల ప్రసారం చేసే ఎడ్ సెట్ ప్రసారాల షెడ్యూల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.

మిగతా 12లో..

## తెలంగాణ టెట్ ప్రాథమిక 'కీ' విడుదల

హైదరాబాద్,జనవరి 30(ప్రజాజ్యోతి): తెలంగాణ టెట్ ప్రాథమిక 'కీ' విడుదలైంది. టెట్ 2026 జనవరి కీ, రెస్పాన్స్ షీట్‌లను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ నెల 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. టెట్ 'కీ'పై అభ్యంతరాలను నేటి నుంచి ఫిబ్రవరి 1న సాయంత్రం 5గంటల వరకు స్వీకరించనున్నట్లు

మిగతా 12లో..



## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
- సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి

హైదరాబాద్,జనవరి30(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు

మిగతా 12లో..

## కేసీఆర్‌కు సిట్ షాక్

- మరోమారు నోటీసులు జారీ
- ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ
- నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
- ఆదివారం విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్
- న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

హైదరాబాద్,జనవరి30(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, గురువారం

మిగతా 2లో..

## తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల సాధనకు కృషి

- అన్ని శాఖలు నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగాలి
- వ్యవసాయ, మత్స్య, కార్మిక శాఖలతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,జనవరి 30(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల మేరకు అన్ని ప్రభుత్వ విభాగాలకు దిశానిర్దేశం చేసేందుకు గత మూడు రోజులుగా విభాగాల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఈ రోజు వ్యవసాయం, సహకార, పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక, ఆహార, పౌర సరఫరాల, కార్మిక, ఉపాధి, శిక్షణ,

మిగతా 2లో..

# సంపాదకీయం

## వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?

ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థే 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమీ 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది. విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధ పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

## కేసీఆర్‌కు సిట్ షాక్

మొదటిపేజీ తరువాయి..

సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు.

## తెలంగాణ నీటి ప్రయోజనాలను
# వదులుకోం



మొదటిపేజీ తరువాయి..

సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. ఢిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పలు జల వివాదాలు ఉన్నాయి.. కృష్ణా, గోదావరి జలాలపై అనేక అంశాలు ఉన్నాయి, అందుకే సమావేశానికి వచ్చామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ తన అజెండాను చెప్పలేదని.. తదుపరి సమావేశం సీడబ్ల్యూసీ నిర్ణయిస్తుందన్నారు. అనంతరం.. ఈ అంశంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'ఒక్క చుక్క నీరు కూడా వదులుకోం. ఢిల్లీలో జరిగిన మీటింగ్ గురించి హరీష్ రావు తెలుసుకుని మాట్లాడాలి.. మన నది జలాలను కాపాడుకోవడానికి ఎవరితోనైనా చర్చలకు సిద్ధం.. కానీ చుక్క నీరు కూడా వదులుకునేది లేదు.. తెలంగాణ అధికారులు.. నల్లమల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టడానికి ఒప్పుకోమని స్పష్టం చేశారు.. ఇంటర్ స్టేట్ ఇష్యూలు అజెండాలో పెట్టాలని కేంద్రానికి చెప్పారు. పోలవరం.. నల్లమల సాగర్ కి అనుమతి లేదని కేంద్ర మంత్రి నాకు లేఖ రాశారు.. ఇవాళ జరిగిన మీటింగ్ లో కూడా సీడబ్ల్యూసీ ఇదే చెప్పింది.. పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కట్టిన ప్రాజెక్టు కూలింది.. ఆ నాయకులు సిగ్గుపడాలి.. పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేయలేదు.. డిండి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.. పదే పదే అబద్దాలు చెప్పి? నిజం చేయాలని అనుకుంటున్నారు.. పదేళ్ల లో కంటే ఈ రెండేళ్లలో ఎక్కువ నీటి వినియోగం, వరి దిగుబడి వచ్చిందని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ ఛైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్-చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్- వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

మొదటిపేజీ తరువాయి..

సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఇవాళ్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే ÷శివంత్ రెడ్డి నాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు.

చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండ్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు. 'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరిచింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీష్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

## తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల సాధనకు కృషి

మొదటిపేజీ తరువాయి..

ఫ్యాక్టరీలు, జి.ఎ.డి సర్వీసెస్ శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అదే విధంగా భవిష్యత్ లో యూరియా, ఎరువుల పంపిణీని ఐటి ఆధారిత సేవల ద్వారా పటిష్టంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హార్టికల్చర్ శాఖలలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. ఆయిల్ పామ్ ఎ÷-లాంటేషన్, ప్రజల అవసరాల మేరకు పండ్లు, కూరగాయల పెంపకం విస్తృతంగా ప్రోత్సహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం హైబ్రిడ్ మోడ్ లో భాగంగా చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోహెడ మార్కెట్ నిర్మాణ పనులపై సమీక్ష చేశారు. అదే విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం, పంటల దిగుబడి, రైతు సమస్యల పట్ల వ్యవసాయ శాఖ నిరంతర మానిటరింగ్ చేయాలని డిజిటల్ క్రాప్ సర్వే కూడా నిర్వహించాలని సూచించారు.÷ూష్ట్రంలో వ్యవసాయ రంగం ప్రస్తుత స్థితిగతులు, రైతులకు అందుతున్న సేవలు, సాగునీటి లభ్యత, విత్తనాలు?ఎరువుల సరఫరా, పంటల దిగుబడి, అలాగే సహకార శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. రాబోయే సాగు కాలానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు తగినంతగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సహకార సంఘాల పనితీరు, రైతు సహకార సంఘాల ఆర్థిక స్థితి, రుణాల పంపిణీ పై సమీక్ష చేశారు. సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పారదర్శకతతో కూడిన వ్యవస్థను అమలు చేయాలని, రైతుల విశ్వాసాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కరించాలని సి.ఎస్ స్పష్టం చేశారు.పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖ : అనంతరం పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖలపై సి.ఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పశుసంవర్ధక రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, డెయిరీ రంగంలో ఉత్పత్తి పెంపు, రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంపై చేపట్టిన కార్యక్రమాలు, మత్స్యశాఖ ద్వారా మత్స్యకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. శువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పశువుల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డెయిరీ అభివృద్ధి అంశంలో పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాల సామర్థ్యాన్ని పెంచాలని, చిన్న, సన్నకారు పాడి రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా విధానాలు రూపొందించాలని పేర్కొన్నారు. సహకార డెయిరీ సంస్థల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## దానం అనర్హతపై స్పీకర్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

దానం నాగేందర్ విచారణ పూర్తయ్యింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వేసిన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. దానంపై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారు. ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. దానం తరఫున న్యాయవాదులు కౌశిక్ రెడ్డిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. దానంపై పిటిషన్ ఎందుకు వేశారు?.. పార్టీ మారారని చెప్పేందుకు గల ఆధారాలపై పాడి కౌశిక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ఆధారాలను స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నుంచి దానం పోటీ చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఆ తరువాత కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం, దానం ప్రచార ఫొటోలు, వీడియోలు.. దానం కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫొటోలను స్పీకర్ ముందు



ఉంచారు పాడి కౌశిక్ రెడ్డి. దీంతో స్పీకర్ ఎదుట పాడి కౌశిక్ రెడ్డి విచారణ ముగిసింది. ఇక, దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై సాక్ష్యాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేశారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాదులు.. స్పీకర్ ముందు హాజరయ్యారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించేందుకు ఎవిడెన్స్ అఫిడవిట్‌ను పొందుపరిచానని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాను వ్యక్తిగతంగా హాజరుకాలేనని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కావాలంటే సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 20 తరువాత సమయం ఇస్తే తాను విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అఫిడవిట్‌లో మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో బీజేపీ పిటిషన్‌పై ఫిబ్రవరి 18న స్పీకర్ విచారించనున్నారు. ఇక, పార్టీ ఫిరాయింపుల కేసు కీలక దశకు చేరుకుంది. ఇప్పటివరకూ పది మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు రాగా.. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి అయ్యింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణ జరగాల్సి ఉండగా... దానంను స్పీకర్ విచారించారు. దానం చెప్పే విషయాలను స్పీకర్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. గతంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ సమయంలోనూ ఇదే జరిగింది. విచారణ సమయంలో ఏ పార్టీలో ఉన్నారనే విషయాన్ని ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రశ్నించగా.. వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సమాధానం ఇచ్చారు. ఇక దానం నాగేందర్ కూడా మొన్నటి వరకు తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అవసరమైతే ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే గత రెండ్రోజులుగా దానం యూటర్న్ తీసుకున్న పరిస్థితి. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీకి ఇంకా రాజీనామా చేయలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ తనపై అనర్హత వేటు వేస్తే.. ఉప ఎన్నికకు సిద్ధమని దానం పదేపదే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

మొదటిపేజీ తరువాయి..

పైస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులు లంచం కేసుల్లో పట్టుబడుతున్నారు. లంచం తీసుకోవడం ద్వారా అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. చిన్న ఉద్యోగి దగ్గర కూడా కోట్లలో అక్రమాస్తులు బయట పడుతున్నాయి. ఇలాంటి ఘటనలు దేశవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా బెంగళూరులో లంచం తీసుకుంటూ ఓ ఎస్సై అడ్డంగా దొరికాడు. వివరాల్లోకి వెళితే.. ఓ ఫ్రాడ్ కేసులో బిల్డర్ నుంచి రూ.4లక్షలు లంచం తీసుకుంటుండగా గురువారం బెంగళూరుకు చెందిన సబ్ ఇన్ స్పెక్టర్ ను కర్ణాటక లోకాయక్త పోలీసులు అరెస్ట్ చేశారు. సిటీలో కేపీ అగ్రహారం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సబ్ ఇన్ స్పెక్టర్ గోవిందరాజులు స్థానిక బిల్డర్ మహ్మద్ అక్బర్ నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఫ్రాడ్ కేసులో అరెస్ట్ అయిన బిల్డర్ కు బెయిల్ ఇప్పిస్తానని అందుకు రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు లోకాయుక్త అధికారులు వెల్లడించారు. మొదట బిల్డర్? నుంచి రూ.లక్ష అడ్వాన్స్ గా తీసుకున్న ఆ ఇన్ స్పెక్టర్. రెండో విడత బిల్డర్? నుంచి రూ. అడ్వాన్స్?గా 4 లక్షలు నగదు తీసుకుంటుండగా పక్కా ప్రణాళికతో గోవిందరాజును పట్టుకున్నారు.

## బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో బారీ చేరికలు

**– కండువా కప్పి ఆహ్వానించిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు – వెడ్మ బొజ్జు పటేల్**




**ఖానాపూర్ జనవరి 30 (ప్రజాజ్యోతి) :** బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు భారీగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనస భ్యులు బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో చేరారు ఖానాపూర్ పట్టణ కేంద్రంలోనీ శ్రీరామ్ నగర్ కాలనీ చెందిన బీజేపీ 4 వార్డు ముఖ్య సీనియర్ నాయకులు కస్తూరి మహేంద్, (మహేష్)లాండేరి గోపాల్, దాసరి ప్రశాంత్,దాసరి గంగన్న, దాసరి నరసయ్య, జోగు నవీన్ కుమార్, మైలాలరావు గంగన్న,పంబల భీమన్న, జోగు రాజేశ్వర్, అడేపు రాజేశ్వర్, ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కాషాయ కండవ మార్చి కాంగ్రెస్ పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, సీనియర్ నాయకులు యూసఫ్ ఖాన్, మడిగేల గంగాధర్, చరణ్, శేషాద్రితో పాటు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు. పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసే దిశలో కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆదేశించారు.

## పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**– సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు – పేరం శ్రీనివాస్**



**జన్నారం, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల ఫోరమ్ జన్నారం మండల అధ్యక్షుడు, కామన్ పెల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ నిధుల కొరత వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేక గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన కష్టంగా మారిందని,మురుగు కాలువల శుభ్రత,మురుగు కాలువల నిర్మాణం,త్రాగు నీరు,వీధి దీపాల నిర్వహణ వంటి అత్యవసర పనులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

**సర్పంచుల ఆర్థిక ఇబ్బందులు :** గతంలో సొంత నిధులు వెచ్చించి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు అప్పుల పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**పారిశుధ్య కార్మికుల వేతనాలు :** పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించలేకపోతున్నామని,దీనివల్ల గ్రామాల పారిశుధ్యంపై ప్రభావం పడుతోందని తెలిపారు.

**ప్రభుత్వానికి విన్నపం :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇతర పెండింగ్ బిల్లులను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని ఆయన కోరారు.లేనిపక్షంలో సర్పంచులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేరం శ్రీనివాస్ హెచ్చరించారు.

## మృతి చెందిన స్నేహితుడి జ్ఞాపకార్థం అన్నదానం



**జన్నారం,జనవరి30(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన కునారపు వెంకటేష్ జనవరి 30, 2024న బ్రెయిన్ స్ట్రోక్ తో ఇరాక్ లో చనిపోయి నేటికి సంవత్సరం పూర్తి కావస్తున్నందున,మృతుడు కునారపు వెంకటేష్ జ్ఞాపకార్థంగా 10వ తరగతి స్నేహితులు కామన్ పల్లి ప్రైమరి పాఠశాలలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు షఫీక్, గోవింద్ నాయక్ లకు స్నేహితులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గణేష్, కృష్ణ, అనిల్ కుమార్, సతీష్ కుమార్, మనోహర్, నాని, గణేష్, రాకేష్, సిద్దు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహనా కార్యక్రమం!



**మంచిర్యాలరూరల్ జనవరి 30 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో కుష్టు వ్యాధి నివారణ, అవగాహన కార్యక్రమంలో భాగంగా స్పర్శ లెప్రసీ కార్యక్రమాన్ని ఈరోజు మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.అప్పల ప్రసాద్,ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుధాకర్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలలో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో భాగంగా వైద్య బృందం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.కుష్టు వ్యాధి చర్మం మరియు నరా లకు సోకే వ్యాధిఅని, ఇది మైకోబ్యాక్టీరియం లెప్రే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు.ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చని,వయస్సు, లింగ భేదం లేదని స్పష్టం చేశారు. కుష్టు వ్యాధి వంశపారపర్యం కాదని, శాపం--పాపం కాదని, తొందరగా గుర్తిస్తే బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా అంగవైకల్యం నివారించవచ్చని వివరించారు. జిల్లాలోని ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అనుమానితులను గుర్తించాలని సూచించారు. గాంధీ కలల సాకారంగా కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా.రమేష్,డా. మానస,కమ్యూనిటీ హెల్త్ అధికారులు వెంకటేశ్వర్, నాందేవ్, డీపీఎంఓ రాఘవయ్య,డెమో బుక్క వెంకటేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని 3 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**– బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాం**
**– రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ఓట్లు వేయండి**
**– నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**




**ఖానాపూర్ జనవరి 30(ప్రజాజ్యోతి) :** జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ 3మున్సిపాలిటీల్లో వచ్చేనెలఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 3 చోట్ల కాంగ్రెస్ జెండాను పక్క ఎగరవేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు బడుగు బలహీన వర్గాల కు చేసిన అభివృద్ధి పనులు చూసి ఓటర్లు ఆశీర్వదించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బైంసాలో 26వార్డులకు, నిర్మల్‌లో 42 వార్డులకు ఖానాపూర్‌లోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులపై నాలుగు రకాలుగా సర్వేలు చేసి గెలిచే వారికే కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించామని అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ విలేకరుల సమావేశం నిర్వహించి స్పష్టం చేశారు రాహుల్ గాంధీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు మున్సిపాలిటీలో అత్యధికంగా బీసీలకు టికెట్లు కేటాయించి 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లోనే చేసిన అభివృద్ధిని చూసి జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలో నిర్మల్ మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థిగా అప్పల కావ్య గణేష్ చక్రవర్తిల పేర్లు అధిష్టానం ప్రకటించిందని ఖానాపూర్ బైసాలో మున్సిపల్ చైర్మన్‌ల పేర్లను ప్రకటించలేమని స్పష్టం చేశారు ఖానాపూర్, బైంసాలో గెలిచిన కౌన్సిలర్లలో ప్రకటిస్తామనిఎవరి సమర్థులు పరిశీలించి చైర్మన్లుగా ప్రకటిస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో జెడ్పి మాజీ మాజీ కోషన్స్ సభ్యులు సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్ ఏఎంసి వైస్ చైర్మన్ మాజీద్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ నాయకులు జంగల్ శంకర్ అబ్బు భాయి శెట్టి శ్యామ్ శేషాద్రి దాత్రిక రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల భద్రతకు సీఎంను కలుస్తాం

- కాంట్రాక్టు ఉద్యోగులకు 100% జీతాలు వచ్చేలా చర్యలు
- ఐఎన్‌టియుసి 3194 సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్ రెడ్డి




**ఖానాపూర్ జనవరి 30 (ప్రజాజ్యోతి) :** వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని ఈ విషయంలో ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తున్నామని త్వరలోనే ముఖ్యమంత్రితో భేటీ అవుతున్నామని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐ ఎన్ టి యు సి 3194 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో జరిగిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నయ్య పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో ఉద్యోగుల ప్రమోషన్లు నిరంతరం ఒక జాతరలా సాగుతున్నాయని, ప్రతి నెల ఏదో ఒక కేడర్ ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తున్నాయని ఈ విషయంలో ప్రభుత్వ కృషిని అభినందిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో తమ సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే సీఎంను కలుస్తున్నామని చెప్పారు అలాగే ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వివిధ కేడర్ల ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించి 100% పే స్కేలు కోసం పోరాటం చేస్తామన్నారు. మహిళా ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే సూపర్వైజర్ కేడర్ నుంచి పబ్లిక్ హెల్త్ నర్స్, పి హెచ్ ఎన్ నుంచి కమ్యూనిటీ హెల్త్ అధికారి పదోన్నతులకు సంబంధించి త్వరలోనే సర్కిలర్ వస్తుందని హామీ ఇచ్చారు. మేల్ హెల్త్ అసిస్టెంట్ల ప్రొఫెషనరీ రెగ్యులరైజేషన్ త్వరలోనే పూర్తి అవుతుందని చెప్పారు. రెగ్యులర్ ఏఎన్ఎంలు ఎల్ హెచ్ వి శిక్షణ లేక పదోన్నతులతోపాటు ఇంక్రిమెంట్లు పొందలేకపోతున్నారని దీనిపై కూడా త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని శిక్షణ జిల్లాల్లోనే ఇచ్చే విధంగా కార్యచరణ జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర నాయకులు గోవింద్ రెడ్డి, ప్రకాష్, ఆంజనేయులు, భాస్కర్, అనిల్, వెంకట్ రామ్ రెడ్డి, రాజేశ్వర్ పాండే, జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జుని గ్రామంలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**– మారుమూల ప్రాంతాల అభి వృద్ధికి కృషి చేస్తాం – జిల్లా కలెక్టర్ రాజర్షి షా – అర్జుని గ్రామంలో ఘణంగా ఫుడ్ ఫెస్టివల్**






**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 30, (ప్రజా జ్యోతి) :**

ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మారుమూల ప్రాంతాల అభి వృద్ధికి కృషి చేస్తామని జిల్లా క లెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గాదిగూడ మండలం అర్జుని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీ పి ఎస్)లో నిర్వహించిన ఫుడ్ ఫె స్టివల్ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ రాజర్షి షా ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులంతా ఘణంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నా రు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్ర త్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గాదిగూడ మండలంలోని రహ దా రుల పరిస్థితిని మెరుగుపరిచి, ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.


గ్రామంలోని అర్హులై న ప్రతి లబ్ధిదారునికి ఇందిర మ్మ ఇళ్లు అందేలా చర్యలు తీ సుకుంటామని, గృహ నిర్మాణ పథకాన్ని పారదర్శకంగా అమ లు చేస్తామని కలెక్టర్ స్పష్టం చే శారు.అనంతరం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆ హార పదార్థాలను కలెక్టర్ రుచి చూశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలాబాయి, పటేల్ రావు జీ పటేల్, తహసి ల్దార్ సత్యనారాయణ, ఎంపీ డీవో శ్రీనివాస్, ఎంపి ఓ గంగా ధర్, ఏం ఈఓ రమేష్, ప్రధానో పాధ్యాయులు మెస్రం శేఖర్, రాయ్ సెంటర్ సార్ మేడి మం డాడి దౌలత్ రావు, గ్రామస్తు లు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నర నారాయణుడి జాతర

### భక్తుల కోరికలు తీర్చే నర నారాయణుడు

### జాతరకు ముస్తాబైన ఆలయం





**జన్నారం, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో గోదావరి నది తీరాన స్వయంభుగా వెలిసిన నర నారాయణుడు భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత దేవుడిగా కొలుస్తారు. ఆలయ 41 వ వార్షికోత్సవ సందర్భంగా నేటినుండి ఫిబ్రవరి 2 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర నారాయణస్వామి దేవస్థాన 41 వ వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుండే కాకుండా ఇతర జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. వేడుకలలో భాగంగా 1)30వ తేదీ శనివారం రోజున ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు 2)1వ తేదీ ఆదివారం పౌర్ణమి రోజున 108 దంపతులచే(27 హోమా గుండాలు) గీతా హవనం 3) 2వ తేదీ సోమవారం రోజున నర నారాయణ స్వామి రథోత్సవం, అగ్గిమల్లన్న బోనాలు,అగ్ని గుండాలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**కలమడుగు ఆలయ ప్రత్యేకత :** కృష్ణార్జునులు కొలువుదీరిన హిమచల్ ప్రదేశ్ లోని బద్రీనాథ్ ఆలయం దేశంలోనే మొదటిది కాగా,జన్నారం మండలంలోని కలమడుగు నర నారాయణస్వామి దేవాలయం దేశంలోనే రెండవదిగా పేరుగాంచింది. చోళుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో, 1985 జూన్ 7న భక్తుల సహకారంతో తిరిగి పునర్నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 41వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి స్వదేష్ రావు, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్ ,గౌరవ అధ్యక్షుడు కాకెరి నరసయ్య,జొన్నల శంకర్,రాజా నరేంద్ర శర్మ కమిటీ సభ్యులు తెలిపారు.

**మహిమాన్వితుడు నర నారాయణుడు.రాజా నరేంద్ర శర్మ .అర్చకులు :** కలమడుగు గోదావరి నది సమీపంలో వెలసిన నర నారాయణస్వామి మహిమాన్వితుడని, భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని అందుకే భక్తులు పెద్ద ఎత్తున ఆ దేవుడిని కొలుస్తారని అన్నారు. 41 వ వార్షికోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

## డెడ్రాలో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు



**బజార్ హత్నూర్, జనవరి 30, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర్ మండలం మారుమూల డెడ్రా గ్రామంలో శుక్రవారం ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. బజా ర్ హత్నూర్ తెలంగాణ గ్రామీ ణ బ్యాంక్ అధికారులు డెడ్రా లో బ్యాంక్ నియమ నిబంధ నల గురించి, డ్వాక్రా మహిళా సంఘాల పొదుపు పై, ఎస్బిఐ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియం గురించి, రైతుల క్రాప్ లోన్స్, ఏ ల్టి లోన్స్, గోల్డ్ లోన్, గృహ లో న్స్ తదితర అంశాల పై బజా ర్ హత్నూర్ బ్యాంక్ ఫీల్డ్ అధికారి, బ్యాంక్ సిబ్బంది కాలజా త మ్యాజిక్ బృందం బ్యాంకు చట్టాలపై పాలసీలపై లోపల న ష్టాలపై అవగాహన కల్పించా రు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ గురించి ఓటీపీల గురిం చి తదితర అంశాలపై సలహా సూచనలు ఇచ్చారు. ఈ బ్యాం కు ఫీల్డ్ ఆఫీసర్ ఎం రాజ్ కు మార్, డెడ్రా గ్రామ సర్పంచ్, కుడిమేత విజయ గ్రామ పటేల్ కుడిమెత లింగు, బ్యాంకు సబ్ ఆర్డినేటర్ ఏ నరేష్, కలం మ్యా జిక్ కలర్ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ నైతం మంగు శ్రీకారం

**– మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ**



**తిర్యాని జనవరి 30 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా తలండి గ్రామ పంచాయతీ సర్పంచ్ నైతం మంగు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మండలంలోని అమీన్ గూడ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఖూా) ఆవరణలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ముఖ్యంగా పారిశుద్ధ్య విషయంలో రాజీ పడకుండా, విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల సౌకర్యాన్ని త్వరలోనే భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పులి కొమురయ్య, ఎలుగతి వెంకటేశం, పులి అర్జున్ బొడ్డు సాయి, పెట్టాం శేఖర్, దుస్స మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 30 ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం. 13 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత రాజ్యస మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం ను లెక్కించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై సంపత్ కుమార్ కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మఖ్తల్ లో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 30 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ క్షుణ్ణంగా పరిశీలించారు. మఖ్తల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో అవలంభించే విధి విధానాలపై అధికారులకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలు సూచనలు చేశారు. నామినేషన్ ల ప్రక్రియపై ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,ఎన్నికల






నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుండి ఎన్నికల గట్టం ముగిసేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈరోజు నామినేషన్ ల ప్రక్రియ చివరి రోజు కావడంతో సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని రేపు పదకొండు గంటల నుండి స్క్రూటినీ ప్రారంభమవు తుందని, 3వ తేదీన బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితా ముద్రణ చేస్తామని ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని,13 వ తేదీన కౌంటింగ్ చేసి ఫైనల్ రిజల్ట్ ప్రకటిస్తామని,నారా యణపేట జిల్లాలో నారాయణపేట,మక్తల్,మద్దూరు,కొస్గి మున్సిపాలిటీ లకు ఎన్నికలు జరగనున్నాయనీ, ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని,నారాయణపేట కలెక్టరేట్ లో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూ కలెక్టర్ రాజేందర్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ శ్రీరామ్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ శివ తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ చివరి రోజున హై అలర్ట్

- మున్సిపల్ ఎన్నికల కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ స్వీకరణ చివరి రోజు సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని



కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, రాజకీయ నాయకులు, వారి అనుచరులు నిబంధనలకు లోబడి వ్యవహ రించాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులు గుమికూ డకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావర ణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఆమె కోరారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ, జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్... సర్పంచ్ కేతేరి ధర్మతేజ.

కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి
పెంట్లవెల్లి మండల పరిధిలోని జాలుబావి తండాలో మంగళవారం రోజు ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదం జరిగిన నేపద్యంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ప్రజెంట్ సర్పంచ్ కేతూరి ధర్మతేజ బాధిత కుటుంబానికి అండగా భరోసానిచ్చారు.జాలుబావి తండా కు చెందిన





రెడ్డి పరశురాముడు తన వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసుకున్న నివాస గృహం మంగళవారం రోజు మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక మానసిక నష్టాన్ని ఎదుర్కొంది. ఇట్టి
విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ స్వయంగా జాలుబావి తండాకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ప్రభుత్వ పరంగా కూడా బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు,కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే మాన్ రాముడు,కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీనీగా శ్రీను,కావలి ఈశ్వరయ్య,నల్లబో తుల వెంకటయ్య,సంఘనమోని రాము,నల్లపోతుల కురుమయ్య ,నల్లోతుల వెంకటయ్య,సత్యం,రాము,పరుషరాముడు,కృష్ణ,డీలర్ కురుమయ్య,కలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

- సామాగ్రి పంపిణీ, కౌంటింగ్‌కు సిద్ధం కావాలి
- మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ తనిఖీ

వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్‌తో పాటు ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వారు సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చి దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్ల వివరాలను ఎప్పటికప్పుడు 'టి-పోల్' (T-Poll) వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికా రులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్‌లలో నామినేషన్లు వేయడానికి వచ్చే వారికి అవసర సేకరణ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కోసం ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రంలోగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. రూట్ల వారీగా టెంట్లు ఏర్పాటు చేసి, ప్రతి వార్డుకు ఒక టేబుల్ చొప్పున సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విశాల ప్రదేశంలో సులభంగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.





ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాలను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ప్రచురించిన ఎన్నికల నోటీస్ ఫారం-1ను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఇదే చివరి రోజని, ఇంకా నామినేషన్ వేయాల్సిన మైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని, ఓటర్ జాబితాను కూడా ప్రదర్శించాలని సూచించారు.
కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన ఆత్మకూరు పురపాలికకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత పురపాలికకు సంబంధించి అమరచింత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ, భద్రత దృష్ట్యా పటిష్టమైన బారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, అలాగే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల పోరులో జనసేన పార్టీ

-ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు యువకులకు అవకాశం కల్పించండి
-జనసేన రాష్ట్ర యువజన విభాగం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 30 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల పోరులో అంతా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా జనసేన పార్టీ పోరుకు సై అంటూ మూడు వార్డుల నుండి నామినేషన్ దాఖలు చేసింది. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం స్థానిక ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గంలో కూడా నాలుగు సర్పంచు,నాలుగు వార్డు మెంబర్ స్థానాలకు పార్టీ బీఫాంతో అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలపై కోటికి అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే ఏ మాత్రం వేనకంజ వేయకుండా పార్టీని పూర్తిస్థాయిలో బలాపేతం చేసేందుకు రెండవ మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల పోరులో పోటీకి జరిగిందని,జనసేన పార్టీ బలపరిచిన యువ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదిస్తారని మణికంఠ గౌడ్ అన్నారు.
మున్సిపల్ పోరులో ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు మఖ్తల్ మున్సిపాలిటీ ప్రజలు యువతకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. జనసేన పార్టీ స్థాపించిన రాష్ట్రం వేరైనా పార్టీ ఆశయాలు వేరని భారత





చేయాలన్న ఉద్దేశంతో స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ పోటీ చేయగా మఖ్తల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు, మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ గ్రామాన పర్యటించి యువతలో ఒక కొత్తదనాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో స్వచ్ఛందంగా యువతను పార్టీలోకి ఆహ్వానించి సై అంటూ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆదేశం మేరకు మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మఖ్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులకు గాను రెండు,ఐదు, ఏడు వార్డులకు అభ్యర్థులను ఖరారు చేసి నామినేషన్లు దాఖలా చేసింది. యువత రాజకీయాల్లోకి రావాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించడం రాజ్యాంగం ప్రకారం యువకులు రాజ్యాధికా రాన్ని పొందాలని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మన ధర్మాన్ని రక్షించుకునేందుకు యువకులు
పాటుపడాలన్నది పార్టీ యొక్క ఉద్దేశమని ఆయన అన్నారు. కావున జనసేన పార్టీ బలపరి చిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న యువకులను ఆశీర్వదించి ప్రశ్నించేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## మూడు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన అనుమానస్పదంగా వ్యక్తి మృతి

గద్వాల ప్రజా జ్యోతి జనవరి 30:
గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ నీ వివరణ కోరగా తెలిపిన ప్రకారం గద్వాల మండలం అనంతపురం గ్రామం నుండి పూడూర్ వెళ్లే మార్గంలో ఓవ్యక్తి మూడు రోజుల క్రితం అనుమానస్పదంగా మృతి చెందాడు.అట్టి విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుల్ కలిసి గురువారం మధ్యాహ్నం సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు.మృతి చెందిన వ్యక్తి ఎర్రవల్లి మండలం దువ్వాసిపల్లి గ్రామానికి చెందిన వడ్డే పర్శ (34) తండ్రి వడ్డే హుసేన్ గా గుర్తుంచినట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఏడాది క్రితం భార్య వదిలి వెళ్లినట్లు తెలిపారు.అనుమానాలుమృతి చెందిన చోట మద్యం బాటిల్ లాంటివి ఉండటంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

నాగర్ కర్నూల్ : జనవరి 30
ప్రజా జ్యోతి
విద్యారంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, గత ఐదు సంవత్సరాలుగా ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయుడు మహమ్మద్.మన్సూర్ ను జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ,పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం,సాయంత్రం తరగతులలో స్వంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం వంటి సేవలు అందిస్తున్నందుకు ఈ గౌరవం దక్కిందన్నారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరంలో సెలవులు



వాడుకోకుండా నిరంతరం పాఠశాలకు హాజరై విద్యాబోధనలో నిబద్ధతతో పనిచేయడం అభినం దనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ కుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీను,సంఘ నాయకులు ఎండి బురాన్,రూపులా నాయక్, సాజిద్,బొమ్మసాని శ్రీనివాసులు,రాజు నాయక్ , కిషోర్,తగిళ్ళ శ్రీనివాసులు,రాకేష్,రవి,సుదర్శన్, రహీం,లక్ష్మయ్య,విష్ణు,బాలస్వామి,తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## భాషాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి కీలకం

-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్‌కర్నూల్ : జనవరి 29 ప్రజా జ్యోతి
విద్యార్థుల్లో భాషల పట్ల అవగాహన పెంపొందిస్తేనే ఇతర సబ్జెక్టుల విషయాలను సులువుగా అర్థం చేసుకునే సామర్థ్యం మెరుగవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా రికగ్నైజ్డ్ జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాషా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భాషలపై ఆసక్తి,నైపుణ్యాలను పెంపొందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని,భాషాభివృద్ధి ద్వారా విద్యార్థుల



ఆలోచనా శక్తి,వ్యక్తీకరణ నైపుణ్యాలుమరింత బలోపేతం అవుతాయ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయకుమార్,ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,సంఘం నాయకులు బురాన్ సాజిద్,రాజు నాయ క్, కిషోర్, రూప్లానాయ క్, విష్ణు, ల క్ష్మయ్య, సుద ర్శన్, బాల స్వామి పాల్గొన్నారు.

## నామినేషన్ల స్క్రూటినీ పకడ్బందీగా నిర్వహించాలి

- నామినేషన్ల స్క్రూటినీ, తిరస్కరణకు గురైన వారికి ఫిబ్రవరి 1న అప్పీల్ అవకాశం
- జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా శనివారం స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్క్రూటినీలో ఎలాంటి విషయాలను పరిశీలించాలి,



గదిలోకి ఎంతమందిని అనుమతించాలి అనే విషయాలను వివరించారు. స్క్రూటినీలో తిరస్కర ణకు గురైన అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు టెలికాన్ఫరెన్స్ లో ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 12వ వార్డు బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (ప్రజా జ్యోతి): వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రాజనగరం, వడ్డే వాడకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజనగరం వడ్డే వాడకు చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రాజనగరం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాజనగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెడ్డి





మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకునే పార్టీ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నక్క రాణి నక్క రాజు ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి
- ఘనంగా ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ జనవరి 30 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) జర్నలిజానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ను గ్రాండ్గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ పత్రికా రంగానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు స్థానం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా నిస్వార్థంగా ప్రజల పక్షాన వార్తలు రాయాలని ఆయన సూచించారు. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ఎన్నో సమస్యలను పరిష్కరించే దిశలో రిపోర్టర్ల పాత్ర వేల కట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ప్రజా జ్యోతి దినపత్రిక జిల్లా స్టాపర్ సయ్యద్ షఫీతో పాటు ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్లు హమీద్ ఖాన్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు కౌన్సిలర్ అభ్యర్థులు ఎండి రుక్కుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి

- గాంధీజీ ఆశయ సాధనకు పునరంకితం కావాలి : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని



పిలుపునిచ్చారు. గాంధీజీ సేవలు దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అహింస, సత్యం మార్గాలు రానున్న తరాలకు కూడా దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, బ్రహ్మయ్య, సుభాష్ ఖత్రీ తదితరులు పాల్గొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు నకిలీ టీ-పౌడర్ సీజ్

- గూడెప్పాడులోని ఎంఎం మార్ట్ నందు 40 కిలోల నకిలీ టీ పౌడర్ సీజ్



**ఆత్మకూరు, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని పలు హోల్ సేల్ కిరాణా షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గూడెప్పాడు సర్కిల్ లో జాతీయ రహదారిపై గల ఎంఎం మార్ట్ నందు 40 కిలోల నకిలీ టీ పౌడర్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు నకిలీ టీ-పౌడర్‌ను ఎలా గుర్తించాలో వినియోగదారులకు తెలియచేసారు. వరంగల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పోలీసు వారు తనిఖీలు చేసి, దాదాపు 40 కిలోల నకిలీ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మరియు మౌనిక నకిలీ టీ పౌడర్ ను ఎలా గుర్తించాలో డెమో చేసి చూపించినారు. హెయిర్ డై కలిపిన నకిలీ టీ-పౌడర్‌ను (జుట్టు కు వేసే రంగు)తో తయారు చేస్తున్నారు. ఇట్టి రసాయనాలు వాడడం వలన ప్రజలకు క్యాన్సర్ వ్యాధి మరియు ఇతర వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. కావున ప్రజలు నకిలీ ఇలాంటి టీ పౌడర్ లను వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీ.ఐ. రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

# అగ్రంపాడు జాతరలో భక్తజన సంద్రోహం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- మొక్కులు, ఎత్తు బంగారాలు చెల్లింపు





**ఆత్మకూరు, జనవరి 30,(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగరంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. పోటెత్తిన భక్తజన సంద్రోహం తో అగ్రంప్పాడు అట్టుడికింది. వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. కోరిన కోరికలు తీర్చే అగ్రంప్పాడు సమ్మక్క సారమ్మ దేవతలకు మొక్కులు చెల్లిస్తూ, ఎత్తు బంగారం సమర్పించారు. భక్తులను కంట్రోల్ చేస్తూ, ట్రాఫిక్ నియంత్రిస్తు పోలీసులు భక్తులకు ఆటంకం జరుగ కుండా చూసుకున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు : అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు తీర్చుకొని, తల్లుల దీవెనలు భక్తులకు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క - సారలమ్మ తల్లులు ఆశీస్సులతో పరకాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు.

# మేడారం జాతరలో భక్తుల కోలాహలం

- ఏర్పాట్లపై సర్వత్రా హర్షం





**ఏటూర్ నాగారం జనవరి 30 ప్రజాజ్యోతి :** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం మరియు అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరితగతిన దర్శనం :** గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 5-6 గంటలు పట్టే దర్శనం, ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

**మెరుగైన మౌలిక వసతులు :** రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు మరియు తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియా డారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.

**పోలీస్ యంత్రాంగం సహకారం:** ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

**గ్రామీణ భక్తుల రాక:** కాగజ్‌నగర్, బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు, జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.

# వన దేవతల సేవలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు



**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి జనవరి 30 :** మేడారం మహా జాతర కు పెద్ద ఎత్తున జన సందోహం చేరుకుంటుంది. భక్తుల సేవలో అధికారులు, పోలీసులతో పాటు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సైతం తమ వంతు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు జాతరలో సేవలు అందిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల, వద్ద, క్యూలైన్లలో భక్తులకు సేవలు అందించడం జంపన్న వాగు వద్ద భక్తులకు సూచనలు ఇవ్వడం తప్పి పోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలను జాతరలో అందిస్తున్నారు అని తెలిపారు.

# వీబీ జీరామ్ జీ బిల్లును రద్దు చేయాలి

- ఫిబ్రవరి 2న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి
- డిబిఎఫ్ నాయకుల పిలుపు




**హసన్‌పర్తి,జనవరి 30(ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, వీబీ జీరామ్ జీ బిల్లు--2025ను వెంటనే రద్దు చేయాలని డిబిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ మొండివైఖరిని ఖండిస్తూ, గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు.నరేగ బచావో దేశవ్యాప్త పిలుపులో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహం ఎదుట ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. కూలీలకు పని హక్కును కల్పించిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, వీబీ జీరామ్ జీ బిల్లు పేరుతో హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నాడు రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడి విజయం సాధించినట్లే, నేడు కూలీలు కూడా తమ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలన్నారు.దేశవ్యాప్తంగా కోట్లాది కూలీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం తప్పదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, అనిల్, రాజు, కిరణ్, స్వామి, గోపాల్, మరియ, సుశీల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించిన తొగుట పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి







**హనుమకొండ జనవరి 30 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం తొగుట పీఠాధీశ్వరులు శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన స్వామివారికి దేవస్థాన ధర్మకర్తలు గాదె శ్రవణ్‌కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వరరావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసులు, ఆలయ ఈ.ఓ శ్రీమతి రామల సునీత, భద్రకాళీ శేషు అయ్యగార్లు పూర్ణకుం భం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మాధవా నంద సరస్వతీ స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం దేవాలయ స్నపన మండపంలో భక్తులకు తమ అనుగ్రహ భాషణాన్ని అందించారు. తదుపరి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

శుక్రవారం కావడం, అలాగే హైదరాబాదు వాస్తవ్యులు శ్రీమతి పుట్టంరెడ్డి దీప్తిరెడ్డి అమ్మవారికి బహుకరించిన సర్వాంగ వెండి కవచం, మంగళ్యాలను అభిషేకానంతరం అమ్మ వారికి అలంకరించటం వలన ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. అట్టి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుటకు రెండు కళ్లూ సరిపోవట్లేదని భక్తులు భావోద్వేగంతో తెలిపారు. అనంతరం దేవస్థాన ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వరరావు, ఈ.ఓ రామల సునీత కలిసి దాత పుట్టం రెడ్డి దీప్తిరెడ్డి దేవస్థానం తరపున శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

# మేడారంలో మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న భక్తులు

- జంపన్నవాగు వద్ద గంటకుపైగా నిలిచిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వాహనం
- సైరన్ శబ్దం,అనుచరుల అత్యుత్సాహంతో భక్తుల ఆగ్రహం - చివరకు కారు దిగి వెళ్లిపోయిన మంత్రి



**మేడారం బృందం జనవరి 30 ప్రజాజ్యోతి :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మహా జాతరలో మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కాన్వాయ్ ని భక్తులు అడ్డుకున్నారు.ఈ సంఘటన శుక్రవారం రాత్రి సమ్మక్క ఆగమనం అనంతరం జరిగింది.మేడారంలోని జంపన్నవాగు వద్ద కిక్కిరిసిన భక్తుల మధ్య మంత్రి అడ్లూరి కాన్వాయ్ సైరన్ తో వెళ్లేందుకు ప్రయత్నించడమే వివాదానికి దారితీసింది. సమ్మక్క ఆగమనం అనంతరం అకస్మాత్తుగా కరెంట్ సరఫరా నిలిచి పోవడంతో ఏర్పడిన గందర గోళం,భక్తుల రాకపోకలు ఒక్కసారిగా పెరగడంతో పరిస్థితి అదుపుతప్పింది.ఈ క్రమంలో సైరన్ శబ్దానికి తోడు మంత్రి అనుచరుల అత్యుత్సాహం భక్తులను మరింత ఆగ్రహానికి గురి చేసిందని సమాచారం. ఫలితంగా కొందరు భక్తులు కాన్వాయ్ ని అడ్డుకున్నట్లు తెలుస్తోంది.ఆ సమయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భద్రతా కారణాలతో గంటకు పైగా కారులోనే ఉన్నట్టు తెలిసింది. పోలీసులు, భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ఘటనతో మహాజాతరలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల విచారణ తర్వాతే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మెడికవర్ హాస్పిటల్ రోడ్ సేఫ్టీ బ్యానర్ ఆవిష్కరణ

**మేడారం జాతర సందర్భంగా హనుమకొండ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో ఆవిష్కరణ**




**వరంగల్ సిటీ, జనవరి30 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ప్రఖ్యాత సమ్మక్కసారలమ్మ మేడారం జాతరను పురస్కరించుకుని, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ మరియు టీజీఎస్ఆర్టీసీ హనుమకొండ బస్ స్టాండ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ బస్ స్టాండ్‌లో రోడ్డు భద్రతా ప్రత్యేక అవగాహన బ్యానర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ బ్యానర్ ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, భక్తులు మేడారం ప్రయాణానికి ప్రజా రవాణా బస్సులను వినియోగించాలని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. హనుమకొండ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (డీఆర్ఎం) మహేష్ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర సమయంలో భక్తుల భారీ రాకను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రజా రవాణా కీలక పాత్ర పోషిస్తుందని, సురక్షిత ప్రయాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా, మేడారం జాతరలో పాల్గొనే భక్తులకు మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ఉచిత వైద్య సలహా కార్డులను పంపిణీ చేసింది. ఇది భారీ స్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలో ప్రజా సేవ మరియు సమాజ సంక్షేమానికి ఆసుపత్రి ఇచ్చే ప్రాధాన్యతను ప్రతిబింబిస్తోంది. మెడికవర్ హాస్పిటల్ వరంగల్ అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ఆధునిక వైద్య సదుపాయాలు, రోగి కేంద్రిత సేవలతో విశ్వసనీయ బహుళ వైద్య విభాగాల ఆసుపత్రిగా గుర్తింపు పొందింది. నివారణాత్మక వైద్యం, సమాజ అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజా భద్రత, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అనేక సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటోంది. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ మేడారం జాతర సమయంలో రోడ్డు భద్రత, ప్రజా రవాణా వినియోగంపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని, ట్రాఫిక్ రద్దీ నియంత్రణలోకి వస్తుందని, లక్షలాది భక్తులకు సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ నమ్రత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్‌తో పాటు మెడికవర్ హాస్పిటల్ మరియు టీజీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పగడాల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఫిబ్రవరి 2న ఉత్సవం, పోస్టర్ ఆవిష్కరణ**

**ఖానాపురం/ జనవరి:30 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం ధర్మరావుపేటలోని. శ్రీ స్వయంభూ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్త, ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న తెలిపారు. ఫిబ్రవరి 2న జరుగు కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను ఈసందర్భంగా గుడి ఆవరణలో అవిష్కరించారు. అంగరంగ వైభవంగా జరుగు వెంకటేశ్వర స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కర్త ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న, భద్రుతండ సర్పంచ్ బానోతు వీరన్న, కొడ్తిమాట్ తండా సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్, భగత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్, జోకురి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**శాయంపేట, జనవరి 30 ప్రజా జ్యోతి :** జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఆశయాలు ప్రతి ఒక్కరికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని గుర్తు చేశారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలని, స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, మస్కే కుమారస్వామి, మారపెల్లి వరద రాజు, డీటీ రెడ్డి, మార్కండేయ, రఫీ, దామెరకొండ కొమురయ్య, సుదర్శన్, కుమారస్వామి పాల్గొన్నారు.

## 40 కేజీల నకిలీ టీ పౌడర్ పట్టివేత



**శాయంపేట జనవరి 30 ప్రజా జ్యోతి :** 40 కేజీల నకిలీ టీ పౌడర్ ను పట్టుకున్నట్టు సీఐ రంజిత్ రావు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పోలీస్ అధికారులు శుక్రవారం గూడెప్పాడ్ సెంటర్ సమీపంలో గల ఎం ఎం మార్ట్ లో తనిఖీలు చేసి, దాదాపు 40 కిలోల నకిలీ టీ పౌడర్ ను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి, మౌనిక నకిలీ టీ పౌడర్ ను ఎలా గుర్తించాలో డెమో చేసి చూపించారు. ఈ యొక్క పౌడర్ ను జుట్టుకు వేసే రంగుతో తయారు చేస్తారని తెలిపారు. ఇలాంటి కల్తీ పౌడర్లు వాడడం వల్ల ప్రజలకు క్యాన్సర్ వాది మరియు ఇతర వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి ఇలాంటి నకిలీ టీ పౌడర్ ఎవరు కూడా వాడొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ సిటీ, జనవరి 30(ప్రజాజ్యోతి) :** నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజెషన్ ఆద్వర్యంలో నూతన క్యాలెండర్ ను వరంగల్ జీల్లా కోర్టు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అండ్ జాయింట్ డైరెక్టర్ సి రాము, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె మురళిదర్ చేతులమీదుగ గురువారం అవిస్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా జాతీయ అద్యక్ష చైర్మన్ ఎండి మొహినుద్దీన్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జీల్లా కోర్టు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రాము, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె మురళిదర్ రావు, బి వనజ, డి బృందదెవి, కె పావణి, వి రచ్చిత, పి రాజెశ్వరి, కె మాదవి మాట్లాడుతూ ప్రజలకు వారి హక్కులకు భంగం కలగకుండా, అన్యాయం జరగకుండా చూడాలని ఎన్ఎచ్చ్ఆర్సిఅండ్ డబ్ల్యూ ఈవో సభ్యులకు తెలియపరిచారు. మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదెర్ల రాదాగోవిందు, రాష్ట్ర ఉపాద్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాసరావు, బి.కళ్యాణి, కె సంపత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వి గోవర్ధన్, బి రవిందర్, శ్యామ్ తదితరులు పాల్గోన్నారు.

## స్పర్శ్ కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి ): మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేపాల ఆధ్వర్యంలో "వివక్షను అంతం చేయడం – గౌరవాన్ని కాపాడటం" అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, చేతులు–కాళ్లలో తిమ్మిర్లు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తలకు లేదా ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గుర్తించిన రోగులకు ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. భాస్కర్ రాజు, డాక్టర్ వైష్ణవి, ఏఎన్ఎం సూపర్వైజర్ జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎంలు పద్మ, పావని, ఆశా కార్యకర్తలు మయూరి, జ్యోతి రమణ, ఫార్మసిస్ట్ శాంతయ్య, ల్యాబ్ టెక్నిషియన్ ఫణీంద్రతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం

మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి): మాధవరం గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గౌరవ సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ ప్రతి



ఒక్కరి బాధ్యత అని, సమానత్వం, గౌరవంతో జీవించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఆరే చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవోలు కె. రమేష్ దినదయాళ్, నరేష్, ఏపీవో శైలజ, ఆర్ఐ మంజుల, పిఎస్ అక్షిత, జీపీఓ బాల సైదా, గోపినాథ్ పాల్గొని పౌర హక్కుల ప్రాధాన్యతపై వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే వార్డు సభ్యులు సిహెచ్. లింగరాజు, ఎం. లింగయ్య, కే. సైదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు అనిత, సదాలక్ష్మి , హెల్త్ అసిస్టెంట్ కె. లింగయ్య, ఆశా వర్కర్లు రమణ, లక్ష్మి తో పాటు కాలనీ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ పేరుతో అనవసర రాద్ధాంతం

### ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆరోపణలు తగవు
### తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, జనవరి 30,(ప్రజా జ్యోతి): ఫోన్ టాపింగ్ అంశాన్ని ఆసరాగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతానికి దిగడం సరికాదని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ... న్యాయ విచారణ జరుగుతున్న అంశంపై



ముందస్తు ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గురించి ప్రజా ప్రభుత్వంలో విచారణ జరుగుతుంటే అనవసరమైన ఆరోపణలతో నిందలు వేయడం సరికాదన్నారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తున్నప్పటికీ, బీఆర్ఎస్ కావాలనే ధర్నాలు రాస్తారోకాలు చేస్తూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూ అపోహలు సృష్టిస్తుందని మండిపడ్డారు. చట్టానికి ఎవరు అతీథులు కాదని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రైవసీ తో ఆడుకునే ఏ ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వదిలిపెట్టదని హెచ్చరించారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

భూదాన్ పోచంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు. కుష్టు వ్యాధి తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని వైద్యాధికారిణి డా. శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజానేతపై కక్ష సాధింపు..

### కెసిఆర్ కు సీట్ నోటీసులపై బిఆర్ఎస్ ఆగ్రహం
### బిఆర్ఎస్ నాయకుల నిరసన.. సీఎం దిష్టిబొమ్మ దహనం

తుంగతుర్తి, జనవరి 30,(ప్రజా జ్యోతి): చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన ప్రజా నేతపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మండిపడ్డారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నల్ల జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణకు పిలవడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలన లో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కెసిఆర్ టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గ పూరితమైనదని అన్నారు. అభిమాన నాయకులు కెసిఆర్ పై నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారని, కెసిఆర్ ను ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు.ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకుడి పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, దొంగరి శ్రీను, మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, గోపగాని రమేష్,గోపగాని శ్రీను, అన్నారం కొత్తగూడెం రావులపల్లి సర్పంచులు కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మేడ్తుల రమేష్, చింతకుంట్ల మనోజ్, నాయకులు మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కడారి దేవదాసు, సింహాద్రి, కొండగడుపుల వెంకటేష్,మట్టిపెల్లి వెంకట్, గడ్డం సోమేష్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో కుష్టి వ్యాధి నివారణ: వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి

తుంగతుర్తి, జనవరి 30,(ప్రజా జ్యోతి):



అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టు వ్యాధిని కొంతవరకు నివారించుకోవచ్చు అని వైద్య అధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అన్నారం, తుంగతుర్తి గ్రామాల్లో వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ప్రజలకు స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ... కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలు కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో




ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్, అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు విజయ్, కుమార్,మౌనిక, భూమిక, సరిత, బైన రమ్య , ఏ ఎన్ ఎం లు భారతి, స్వప్న, రజిత,కమల, స్వాతి, రూప, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న,నరసింహా చారి, యాదగిరి ఆరోగ్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### దేవరకొండ డిఎస్ పి శ్రీనివాసరావు

నాంపల్లి, జనవరి,30(ప్రజా జ్యోతి): పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దాపురం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ధర్మో రక్షతి రక్షితః, వృక్షో రక్షతి రక్షితః ఇంతకు ముందు లేని కొత్త పదం విద్యో రక్షతి రక్షితః అంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడోద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యను సరియైన ఆయుధంగా చేసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు విద్యార్థుల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు.వారి శ్రమను వారి పట్టుదలకు ప్రతిఫలంగా విద్యార్థులు మంచి ఫలితాలతో వారికి బహుమతిగా ఇవ్వాలని సందర్భంగా ఆయనను అభినందించారు. ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మండల, జిల్లా స్థాయిలో ప్రథమ



స్థానంలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు సంబంధించిన వ్యాయామ మెటీరియల్ ను డీఎస్పీ, సీఐ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులుఆంజనేయులు, రఘునందన్, సుమలత, బాల లింగమ్మ, కోటేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజలకు ప్రభుత్వానికి వారిధిగా పనిచేస్తున్న దినపత్రిక ప్రజాజ్యోతి

### ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి

నాంపల్లి, జనవరి,30(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ సమీపంలో శుక్రవారం 2026 నూతన సంవత్సర ప్రజాజ్యోతి జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ సత్యమార్గంలో నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ప్రజాజ్యోతి జాతీయ దినపత్రిక పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యలు వెలికి తీసి ప్రజలకు అతి దగ్గరగా చేరువయ్యే విధంగా పత్రికలు పనిచేయాలని, వాస్తవ



కథనాలను బయటకు తీయాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసేది పత్రికలే అన్నారు. ప్రజాహిత కార్యక్రమాలతో పత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య, మార్కండేయ దేవాలయ చైర్మన్ కోట రఘు నందన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు, వ్యాపారవేత్త వీరమళ్ళ లవయ్య, ప్రజాజ్యోతి రిపోర్టర్ గాదెపాక రవీందర్, టియుడబ్ల్యూజే 143 మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య, మండల గౌరవ అధ్యక్షులు కోట అయోధ్య, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీధర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పంగ కొండయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

### మాజీ ఎంపి బడుగుల, నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ): జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను సాధించేందుకు యువత కృషి చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ లు కోరారు.గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఆంగ్లేయుల బానిస, నిరంకుశ పాలన నుంచి అఖండ భారతావనికి విముక్తి కల్పించిన గొప్ప స్వతంత్ర్యసమర



యోధుడు గాంధీ అని అన్నారు. సత్యం, అహింస, ధర్మం,శాంతి యుత మార్గాల్లో నడిచి బాపూజీ తన కలలను సాకారం చేసుకున్నారన్నారు. అంటరానితనం, కుల, మత వివక్షల్లేని సమాజ స్థాపన కోసం కృషి చేశారన్నారు. సత్యాగ్రహం, సహాయ నిరాకరణ అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి చెందుతుందనే సిద్ధాంతాన్ని గాంధీ నమ్మేవారన్నారు. మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ సుపరిపాలన అందించి తెలంగాణ బాపు అయ్యారన్నారు. మహాత్ముడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేతేపల్లి లో 25కేవీ కరెంట్ బుడ్డీని ప్రారంభించిన సర్పంచ్ రమేష్

నాంపల్లి, జనవరి,30(ప్రజా జ్యోతి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని కేతపల్లి గ్రామంలో గతంలో మంజూరైనటువంటి 25కేవీ కరెంట్ బుడ్డీకి గ్రామంలోని కొన్ని వీధులను గ్రామ లైన్ మెన్ తో కనెక్షన్ కల్పించి స్థానిక సర్పంచ్ పెరికేటి రమేష్ మరియు ఉప



సర్పంచ్ పల్లేటి దీపిక వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంబించారు. దీంతో కరెంటు సమస్యలు తొలగిపోయాయి. స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సుధాకర్, వార్డు మెంబర్లు పల్లేటి కర్ణాకర్, పగిళ్ల అశోక్, ఒగ్గు యాదమ్మ వెంకటయ్య, గ్రామ యువకులు దండిగ లింగయ్య, పెరిగేటి జగన్, చేపూరి శ్రీను,కుందేల నగేష్,ఆకుల పల్లి నరేష్, పోలేపల్లి ప్రదీప్, పెరికేటి మహేష్,వంగూరు నరసింహ,వడ్లకొండ పరమేశు, పిల్లి ఎల్లయ్య, రేగోజు విగ్నేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు నామినేషన్

భూదాన్ పోచంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్



అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు 12వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి హంగులు లేకుండా సాదాసీదా రీతిలో ప్రజల మధ్యకు వచ్చిన ఆయన, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీ మార్కండేయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నడుచుకుంటూ శ్రీ లక్ష్మీనారాయణ దేవస్థానంలో పూజలు చేసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సాధారణ ప్రజలతో మమేకమై రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నామినేషన్ అనంతరం తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం అభీష్టం మేరకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, సంక్షేమ పాలనను ప్రజల ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలు మరువలేదని, ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధి,



స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషి, నాయకుల మార్గదర్శకంతో ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్



నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు.

## కమ్మర్‌పల్లి పిరమిడ్ ధ్యాన కేంద్రని వినియోగించు కొండి

– మాస్టర్ మురళి గౌడ్







**కమ్మర్‌పల్లి జనవరి 30, ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి మండలకేంద్రంలోని పాటి హనుమాన్ దగ్గర వున్న రామాంజనేయ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిరమిడ్ మాస్టర్ మురళి గౌడ్ తెలిపారు. కొంతకాలం క్రితం నుండి మురళి గౌడ్ పిరమిడ్ మాస్టర్ ఒక బోర్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎవరైనా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితంగా ధ్యానం చేసుకోవచ్చని, ఆ పిరమిడ్ లో ఎంతో మంది ధ్యానం ఇప్పటికే చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో ఉన్న పిరమిడ్ ధ్యాన కేంద్రాలు ఉచితంగా సేవ చేసే వాళ్ళు ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేసుకుంటే ఇంకా ఎంతో బాగుటుందని అన్నారు, ప్రతి ఆదివారం మాస్టర్ మురళి గౌడ్ ఇంటిలో సాయంత్రం 4 గంటల నుండి 6వరకు ధ్యానం, భగవతి గీత, ఆత్మ జ్ఞానం, చెప్తామని అన్నారు. దీన్ని వినియోగించు కోవాలన్నారు.

## గడ్కోల్ పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

– విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణమే లక్ష్యం: వెలమ భాస్కర్ రెడ్డి




**నిజామాబాద్ రూరల్: జనవరి, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి తన సొంత నిధులైన రూ.20 వేలతో మైక్ సెట్‌తో కూడిన సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సౌండ్ సిస్టం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సౌండ్ సిస్టం అందించినందుకు వెలమ భాస్కర్ రెడ్డికి గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ ప్రెసిడెంట్ తూంపల్లి మహేందర్,గడ్కోల్ గ్రామ సర్పంచ్ సంద్ర లత శంకర్,ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి,కొండాపూర్ సర్పంచ్ నీరటి మానస శ్రీధర్,గోప్య తాండ సర్పంచ్ మంజుల సంతోష్, సర్పంచ్ తాండ శోభ జీవన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, మాజీ ఎంపిటిసి గొల్ల లింబాద్రి, మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి, రాములు,ముషీర్ నగర్ మాజీ ఎంపిటిసి నర్సిలాల్,యువ నాయకుడు జయరాం, పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను
## పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

– ఎన్నికల నియమావళి (ఎంసిసి) అమలులో రాజీ లేదు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 30. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బారికేడ్లు, క్యూ లైన్లు మరియు భద్రతా సిబ్బంది మోహరింపును ఆయన స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసిసి) కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం ఉందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం వైపు వచ్చే రహదారులపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే ఉంచాలని, ప్రధాన కూడళ్ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**నాగిరెడ్డిపేట్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ద్నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వెనుకబడిన పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించాలనే దృక్పథంతో 2026-27 సంవత్సరానికిగాను ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించి సీట్లను భర్తీ చేసేందుకు ఆన్‌లైన్ లో దరఖాస్తులకు ప్రకటన జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్నిమండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ్ర్తవఎర్.వశ్రీఖఅస్త్రుఖఅఖ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు. ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుం ఓసీలకు రూ.200 కాగా,ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు రూ.125 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 9 నుంచి హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 19న ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుండి 12 గంటల వరకు, ఏడవ తరగతి నుంచి పదవ తరగతికి మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. అర్హత గల విద్యార్థులందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## డి-46 కెనాల్ బాలిక మృతి కేసులో కీలక మలుపు





కన్న తండ్రే హత్య చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడి



అసలు నిజాలు వెలుగులోకి వస్తాయా...? అన్న ఆసక్తి నెలకొంది.



**బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారులో ఉన్న నిజాం సాగర్ డి--46 కెనాల్‌లో గుర్తుతెలియని బాలిక మృతదేహం లభ్యమై గురువారం తీవ్ర సంచలనం సృష్టించిన ఘటనలో శుక్రవారం కీలక మలుపు చోటుచేసుకుంది.

పోలీసులు బాలిక ఆచూకీని నిర్ధారించగా, మృతురాలు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా ముద్కేడ్ తాలూకా కేరూర్ గ్రామానికి చెందిన పాండురంగ బాబురావు, అంకిత దంపతుల కూతురు ప్రాచీ (6) గా గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాలిక తండ్రి పాండురంగ బాబురావును అదుపులోకి తీసుకొని విచారించగా, తన కూతురు ప్రాచీని తానే కెనాల్‌లో పడేసి హత్య చేసినట్లు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కన్న తండ్రే చిన్నారిని హత్య చేయడం పట్ల స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.

అయితే,కన్న కూతురిని కన్న తండ్రే హత్య చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

ఈ అమానుషానికి గల అసలు కారణం ఏంటి?

కుటుంబ కలహాలా? లేక మరేదైనా మర్మం దాగి ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

బాలిక తల్లి అంకిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అమానుష ఘటనకు కారణమైన నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడుతుందా..? కన్న తల్లికి కడుపుకోతే మిగులుతుందా..? అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన సమాజాన్ని కుదిపేస్తుండగా, చిన్నారి హత్య కేసును పోలీసులు ఏ కోణాల్లో దర్యాప్తు చేస్తారు?

## సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల

– కళాశాలలో ఘనంగా కళా కరకౌశల ప్రదర్శన – విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు అద్దం పట్టిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్













**నిజామాబాద్ రూరల్: జనవరి, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఉ కళాశాల ఆవరణలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలుగులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో నిర్వహించిన కళా మరియు కరకౌశల ( ఆర్ట్‌డ క్రాఫ్ట్) ప్రదర్శన విద్యార్థులు, తల్లిదండ్రులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు రూపం ఇచ్చి రూపొందించిన అనేక కళాకృతులను ప్రదర్శించారు.

**ప్రదర్శన విశేషాలు**

**వైవిధ్యభరితమైన నమూనాలు**

విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో ఉపయోగకరమైన వస్తువులు రూపొందించిన 'బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్', మట్టితో చేసిన కళాకృతులు, చిత్రపటాలు (పెయింటింగ్స్), ఎంబ్రాయిడరీ వర్క్స్, వివిధ రకాల హ్యాండీక్రాఫ్ట్ నమూనాలతో అందరినీ ఆకట్టుకున్నారు.

**సాంకేతికత--సంప్రదాయ సమన్వయం**

భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కళాఖండాలతో పాటు, ఆధునిక సైన్స్ అండ్ ఆర్ట్ మేళవింపుతో రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**నైపుణ్య ప్రదర్శన**

తాము తయారు చేసిన ప్రతి వస్తువు వెనుక ఉన్న ఉద్దేశ్యం, తయారీ విధానాన్ని విద్యార్థులు సందర్శకులకు ఆత్మవిశ్వాసంతో వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. విద్యలో కళల ప్రాధాన్యత ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ,"నేటి విద్యా విధానంలో కేవలం పుస్తక విజ్ఞానం మాత్రమే కాకుండా, ఇలాంటి కళా ప్రదర్శనల ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకత మరింత పెరుగుతాయి" అని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో సమగ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కళా--కరకౌశల ప్రదర్శన విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## పారిశుధ్యమే అభివృద్ధికి పునాది





**రాజంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధిలో పారిశుధ్యం కీలక పాత్ర పోషిస్తుందని, అది కేవలం సర్పంచ్ లేదా పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ స్వచ్ఛతలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం తప్పనిసరి అని వారు సూచించారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయడం వల్ల మురుగు నీరు నిలిచి అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్తను తడి--పొడి విధానంలో వేరు చేసి పంచాయతీ వాహనాలకు అందించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతగా పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రానంత వరకు మార్పు సాధ్యం కాదన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, దోమల నివారణ, ప్లాస్టిక్ రహిత గ్రామం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. 'మన ఊరు -- మన ఆరోగ్యం' అనే భావన ప్రతి ఒక్కరిలో నాటుకుపోవాలని, కేవలం ఫిర్యాదులతో కాకుండా మార్పు మన ఇంటి నుంచే ప్రారంభమవ్వాలని నిపుణులు పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే గ్రామాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని వారు స్పష్టం చేశారు.

## శిథిల విద్యుత్ స్తంభాల తొలగింపు



**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం పలు వీధుల్లో విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టారు. గాంధీ గల్లీ, ఎస్సీ కాలనీ పిట్లగల్లి, కుమ్మరి గల్లీల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల ద్వారా ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, లైన్మెన్ ఎండి మహమ్మద్, జూనియర్ లైన్మెన్ సుధాకర్‌తో పాటు విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు
## ఎంపికైన శ్రీ పవన్ స్కూల్ విద్యార్థులు



**మెండోరా :జనవరి 30 (ప్రజాజ్యోతి)** మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలోని శ్రీ పవన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లాలోని కే-సముద్రం లో జరగబోయే అండర్-14, అండర్- 17 కు, బాలబాలికల 7-బ్లాక్ కోకో పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెడ్మాస్టర్ దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ సతీష్ గౌడ్, పి.ఈ.టి ప్రదీప్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లిలో గాంధీజీకి ఘన నివాళులు



**కమ్మర్‌పల్లి జనవరి 30, ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సుంకేట్ బుచ్చన్న, గణేష్ గౌడ్, కిషన్ గౌడ్, జగదీష్, శేఖర్, పాషా, సింగిరెడ్డి శేఖర్, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల బండిపై వచ్చి నామినేషన్

– రైతన్నకు మద్దతుగా శ్రీధర్ గుప్తా వినూత్న ర్యాలీ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో నర్సాపూర్ పట్టణంలో రాజకీయ కోలాహలం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీధర్ గుప్తా తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్గా శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, సాధారణ వాహనాల్లో కాకుండా రైతన్నకు వెన్నెముకగా నిలిచే ఎద్దుల బండిపై ఆయన నామినేషన్ వేయడానికి రావడం అందరినీ ఆకట్టుకుంది.

**రైతు పక్షపాతిగా..**

పట్టణ సమీపంలోని చైతన్య పూర్ కాలనీ నుండి జాతీయ రహదారి పై సాగిన ఈ ర్యాలీలో శ్రీధర్ గుప్తా ఎద్దుల బండిపై నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. "రైతే దేశానికి వెన్నెముక అని, ఆ రైతన్న గుర్తుగా, సామాన్యుడి ప్రతినిధిగా నేను ప్రజల ముందుకు వస్తున్నాను" అనే సందేశాన్ని ఈ వినూత్న ప్రచారం ద్వారా ఆయన చాటిచెప్పారు. తెల్లటి వస్త్రాలు ధరించి, ఎద్దుల బండిపై ర్యాలీగా వెళ్తున్న అభ్యర్థిని చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేయడమే కాకుండా, ఆయన నిరాడంబరతకు సానుకూలంగా స్పందించారు.

**ప్రజల మద్దతుతో ముందుకు..**

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించేందుకు వచ్చిన అధికారుల దృష్టిని సైతం ఈ ర్యాలీ ఆకర్షించింది. ఇప్పటికే మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ రెడ్డి నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతను పర్యవేక్షిస్తూ, శాంతియుతంగా ఎన్నికలు జరగాలని సూచించారు. ఇదే క్రమంలో శ్రీధర్ గుప్తా తన అనుచరులతో కలిసి నిబంధనలకు లోబడి, ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. రైతులకు కనువిందుగా సాగిన ఈ ప్రయాణం, తొమ్మిదో వార్డు ఓటర్లలో ప్రత్యేక చర్చకు దారితీసింది.

## ఎన్నికలవేళ కప్ప దుంకులు టికెట్ రాలేదని బీఆర్ఎస్‌కు

– 40 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీకి వీడ్కోలు

– హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువా కున్న చౌదరి సుప్రభాత రావు





**ప్రజా జ్యోతి రామయంపేట్ జనవరి 30** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో క్షణం క్షణం మార్పులు ఉత్కంఠలకు తెర తీస్తున్నది. గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నాయకుడుగా ఉన్న చౌదరి సుప్రభాత్ రావు మున్సిపల్ ఎన్నికల్లో అధినాయకత్వం మున్సిపల్ చైర్మన్ పదవి నియమించడం పట్ల తనకు ఇవ్వవలసిన పదవి అన్యులకు ప్రకటించారని ఆయన ఆరోపించారు. వారం రోజులుగా ఐదో వార్డులో ఇండిపెండెంట్గా కుమార్తెను నిలబడతానని అనుకున్న కానీ బి ఆర్ఎస్ పిలుపుతో హుటా హుటిన హైదరాబాద్ వెళ్లి మాజీ మంత్రి హరీష్ రావు పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు దోమకొండ యాదగిరి రామ్ కి తదితరులు టిఆర్ఎస్ కండువను కప్పుకోవడం జరిగింది ఐదో వార్డులో అంతకుముందు బి ఆర్ఎస్ పార్టీ చింతల రాములు బాలమణికి బి ఆర్ఎస్ టికెట్టు ఖాయం నామినేషన్ దాఖలు చేసిన సుప్రభాత్ రావు పార్టీ లోకి రాగానే ఆ స్థానంలో ఆయన కూతురు చరితకు ఈ స్థానం ఇవ్వనున్నట్లు సమాచారం సుప్రభాత్ రావు పార్టీ నుంచి పోవడం వల్ల పార్టీకి ఏ విధమైన నష్టం లేదని ఇదంతా ముందు గా ఊహించినదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది..

### ఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎంఐఎం

## అభ్యర్థి మోహీద్ పటేల్ నామినేషన్ దాఖలు



**నారాయణఖేడ్ జనవరి 30 (ప్రజా జ్యోతి)** నారాయణఖేడ్ మున్సిపాలిటీ 12వ వార్డు నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహీద్ పటేల్ తన నామినేషను దాఖలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గతంలోనూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేశానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనను 12వ వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డు మరియు మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, 12వ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## శివ స్వాములకు అన్నదానం చేసిన పేట ము స్లీం సోదరులు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** నేటి సమాజంలో మతాల పేరుతో విభేదాలు పెరుగుతున్న వేళ... సేవే పరమధర్మం అన్న సత్యాన్ని చేతలతో చాటి చెప్పారు .పెద్ద శంకరంపేటకు చెందిన పలువురు ముస్లిం సోదరులు. శుక్రవారం స్థానిక విఠలేశ్వర ఆలయంలో శివస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సోదరభావం, ఐక్యతకు సజీవ ఉదాహరణగా నిలిచారు. కాషాయ వస్త్రధారులైన శివ స్వాములకు ముస్లిం యువకులు భక్తి భావంతో స్వయంగా అన్నదానం చేయడం పలువురిని ఆకట్టుకుంది. కులం, మతం అనే భేదాలకు అతీతంగా ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరూ అతిథులే అన్న భావనతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించగా, ఆలయానికి వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే నిజమైన భారతీయ సంస్కృతి అంటూ పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ, మానవత్వమే గొప్ప ధర్మం అని, ఇలాంటి సేవల ద్వారా సమాజానికి సానుకూల సందేశం వెళ్తుందని పేర్కొన్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ తరహా కార్యక్రమాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అసూరి మురళి పంతులు పలువురు మైనార్టీ నాయకులకు శాలువాలతో సత్కరించారు..గురుస్వాములు, మైనార్టీ నాయకులు, శివ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## చింతమడకలో సీఎం దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట రూరల్, జనవరి 30 ,(ప్రజాజ్యోతి) :** సిట్ పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు నోటీసులు జారీ చేయడం సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో సర్పంచ్ సుమలత శంకర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టేనని హెచ్చరించారు. ప్రజల పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తుల ముసుగులో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్ను ముట్టుకుంటే రాష్ట్రం మొత్తం అగ్ని గుండం అవుతుందని హెచ్చరించారు. ప్రతిపక్షాలను భయపెట్టే విధంగా అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ దమనకాండను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వసూరి తిరుపతి, పీట్ల కనకయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాంతుల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు పోచంపల్లి యాదగిరి, మల్లేశం, స్వామి, రాజేశ్వర్, జెల్ల, నయీం తదితరులు పాల్గొన్నారు.



# వానకాలంలో అధిక వర్షాలతో పంటలకు నష్టం

– మంత్రి మాటిచ్చినా అందని నష్ట పరిహారం

– యాసంగి సాగు కోసం ప్రైవేటుగా అప్పులు

– కాంగ్రెస్ సర్కారు తీరుపై మండిపడుతున్న రైతులు





**కొండాపూర్ ప్రజా జ్యోతి** అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ తొగర్ పల్లి గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో పత్తి, సోయా పంటలు అధిక వర్షాలతో నష్టపోగా.. మిగిలిన పంటలను విక్రయించగా పెట్టుబడి రాని పరిస్థితి నెలకొన్నది. యాసంగి సాగు చేసి నష్టాన్ని పూడ్చుకుందామనుకుంటున్న రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారు. ప్రభుత్వం యాసంగికి రైతుభరోసా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**పెట్టుబడి కోసం అప్పు**

యాసంగి ప్రారంభమై నెల రోజులు దాటింది. పంటలు వేసే సమయం దాటితే దిగుబడిపై ప్రభావం ఉంటుందనే భయంతో రైతులు పెట్టుబడి కోసం అప్పు చేస్తున్నారు. వానకాలం పంటలను నష్టపోయిన రైతుల చేతిలో డబ్బులు లేకపోవడంతో అధిక వడ్డీలకు అప్పులు తెస్తున్నారు. వానకాలంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎకరాకు రూ. 10 వేల సాయం అందిస్తామని ప్రకటించినా ఫలితం లేకపోయింది. ఐదు నెలలు గడిచినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సాయంపై రైతులు ఆశలు వదులుకున్నారు. రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం సకాలంలో పంపిణీ చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తొగర్ పల్లి గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి ప్రభుత్వాన్ని కోరారు.

## కేసీఆర్‌కు నోటీసులు..రాష్ట్రానికి తలవంపులు..



**చిన్నకోడూరు,జనవరి30,(ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర జలప్రధాత కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడమంటే యావత్ తెలంగాణ రాష్ట్రానికి తలవంపని భారాస నాయకులు జంగిటి శ్రీనివాస్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరంతరం రాష్ట్ర సాధనే ధ్యేయంగా పోరాటం చేసిన వైఖరి కేసీఆర్ అన్నారు.ప్రజా పాలనను గాలికి దిలేసి నేటికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. కేవలం కేసిఆర్,కేటీఆర్,హరీష్ రావుల పై అక్కసు వెళ్లగక్కుతూ కాలయాపన చేస్తున్నారంటు విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటు హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి అబ్బిరెడ్డి, సర్పంచులు తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, నాయకులు సుభాష్, సుంచు ఎల్లయ్య,గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, భానుచందర్,ఆనంద్, రాజిరెడ్డి తదితరులున్నారు.

## పెద్దలింగారెడ్డి పల్లికి గోదావరి జలాలు



**సిద్దిపేట రూరల్, జనవరి 30 ,(ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రైతులకు ఎంతో మేలు జరిగిందని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బట్టు భాస్కర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామానికి రంగనాయకసాగర్ ప్రాజెక్టు నుంచి నీరు చేరుకున్న సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బట్టు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సిద్దిపేట ప్రాంత రైతులకు గోదావరి జలాలు అందేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ సెంటర్‌ను

## సందర్శించిన ఏసీపీ సదానందం

– సమావేశాలకు,ర్యాలీలకు అనుమతులు తప్పనసరి

– ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**చేర్యాల జనవరి30 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని నామినేషన్ సెంటర్ ను హుస్నాబాద్ ఏసిపి సదానందం సందర్శించారు.ఈ సందర్భంగా ఏసిపి మాటాడుతూ..ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు,నాయకులు సహకరించాలని కోరారు. ప్రచారాలు ,సమావేశాలు మరియు ర్యాలీల కొరకు పోలీస్ శాఖ నుండి తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని తెలియజేశారు.ఏసిపి వెంట సిఐ బానోత్ రమేష్ నాయక్, చేర్యాల ఎస్సై వేముల నవీన్, కొమురవెల్లి ఎస్సై తోట మహేష్ ,మున్సిపల్ కమిషనర్ నాగేందర్ ఉన్నారు.

### జాతీయ ఎస్సీ, ఎస్టీ

## కమిషన్ కార్యదర్శితో కలెక్టర్ భేటీ



**సిద్దిపేట అర్బన్ , జనవరి 30 ,(ప్రజాజ్యోతి) :** జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి గుడె శ్రీనివాస్ ను శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని హరిత మినర్వా హోటల్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను అందజేశారు.హైదరాబాద్ నుంచి కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న పలు సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో సిద్దిపేట హరిత మినర్వా హోటల్‌కు వచ్చిన కమిషన్ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రస్తుత స్థితి, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై ఇరువురు కాసేపు చర్చించారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అబ్దుల్ హమీద్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందూరులో టెక్ మహీంద్రా క్యాంపస్ ప్లేస్‌మెంట్





**సిద్దిపేట అర్బన్ , జనవరి 30 ,(ప్రజాజ్యోతి) :** ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ టెక్ మహీంద్రా ప్లేస్‌మెంట్ ప్రక్రియ చేపట్టింది.ఈ డ్రైవ్‌కు 2026లో బీటెక్ పూర్తి చేసిన అర్హత గల విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 164 మంది ఫైనల్ ఇయర్ బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.టెక్ మహీంద్రా ఎంపిక విధానం మూడు దశల్లో జరిగింది.ఈ ప్రక్రియ అనంతరం 27 మంది విద్యార్థులు తుది ఎంపికకు సెలెక్ట్ అయ్యారు . ఎంపికైన విద్యార్థులకు సర్వీస్ ఇంజనీర్ హోదాతో నియామకాలు లభించగా, వార్షిక వేతనం 3.5 లక్షలుగా సంస్థ ప్రకటించింది.ఈ కార్యక్రమంలో టెక్ మహీంద్రా హెచ్ఆర్ మేనేజర్ జానీ బేగం, విశాల్, ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. వి పి రాజు, ఇందూరు ప్లేస్‌మెంట్ అధికారి గోపికృష్ణ, పీఆర్వో బొడ్డు రఘు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎంపికైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని సంస్థలను తీసుకువచ్చి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

### జక్కాపూర్‌లో

## బీఆర్ఎస్ రాస్తారోకో



**సిద్దిపేట రూరల్ , జనవరి 30 ,(ప్రజాజ్యోతి) :** సిట్ పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో బీ ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాలను భయపెట్టే విధంగా అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, వెంటనే ఈ దమనకాండను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై వేధింపులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాను, మాజీ సర్పంచ్ పర్శరాములు, బీఆర్ఎస్ నాయకులు పద్మ, భారతమ్మ, గ్రామ శాఖ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత పోరాటానికి ప్రతీక గాంధీ

**సిద్దిపేట, జనవరి 30, (ప్రజా జ్యోతి):** శాంతియుత పోరాటంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈహెచ్ఎస్ అమలు, పీఆర్సీ తక్షణ ప్రకటన, వెల్‌నెస్ సెంటర్లలో మందుల లభ్యత వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి జైన సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే
- ఖాంజాపూర్‌లో ఘనంగా బోనాల జాతర
- ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి




**తాండూరు జనవరి 30 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామ శివారులోని మైసమ్మ దేవాలయాన్ని గ్రామస్తులు దాతల సహకారంతో పునర్ నిర్మించారు. ఈ సందర్భంగా వేద పండితుల సమక్షంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని మహిళా భక్తులు బోనాలతో అమ్మవారి దేవాలయానికి బయలుదేరి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ మనోహర్ రెడ్డి, పాల్గొన్నారు. దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆలయం వరకు చేపట్టే అభివృద్ధి పనులకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 30 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో జరగ నున్న నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారం, అవాస్తవ వార్తల వ్యాప్తిని అరికట్టేందుకు సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగిం చేలా రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల విజయానికి ప్రతి పౌరుడి బాధ్యత కీలకమని పేర్కొన్న ఎస్పీ, ముఖ్యంగా యువత, సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి సమాచారం ఫార్వార్డ్ చేసే ముందు దాని నిజానిజాలు నిర్ధారించుకోవాలని, అభ్యంతరకర కంటెంట్‌ను గ్రూపు అడ్మిన్లు వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీసు యంత్రాంగానికి సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎస్పీ కోరారు.

## నాగిరెడ్డి కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి



**బోయిన్ పల్లి, జనవరి 30. (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న సమస్యలపై హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కాలనీవాసులు, కాలనీలోని విద్యుత్ వైర్లపై పావురాలు కూర్చోవడం వల్ల రోజుకు రెండు నుంచి మూడు సార్లు కరెంటు కట్ అవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబంధిత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి, కాలనీలో ఉన్న పాత వైర్లను తొలగించి బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పీవీ శర్మ, కే సత్తిరెడ్డి, కే జగన్ రెడ్డి, శ్రీధర్ తదితర కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ అహింసా మార్గమే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది : జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జనవరి 30. (ప్రజా జ్యోతి):** అహింస అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బాపూజీనగర్‌లోని గాంధీ విగ్రహానికి జంపన ప్రతాప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యం--అహింస మార్గాన్ని నమ్మి సత్యాగ్రహాల ద్వారా ఆంగ్లేయులను గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరయ్య, బండి శ్రీనివాస్, అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్, సాయిబాబా యాదవ్, బాను, గోమతి, కరణ్ సింగ్, వాసు గౌడ్, రామరావు, సురేష్, ముకేశ్ యాదవ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక పీఠంపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

◆ అన్ని వార్డుల్లో బలమైన అభ్యర్థులనే నిలిపాం ◆ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి




**తాండూరు జనవరి 30 ప్రజా జ్యోతి :** తాండూరు పురపాలక సంఘం పీఠాన్ని బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున పలు వార్డులకు చెందిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. 9,10వ వార్డుల నుండి పట్లోళ్ళ దీప,పట్లోళ్ల నర్సింలు చెరో సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, పార్టీ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు పంజుగల శ్రీశైల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పురపాలక పిఠాన్ని బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. మున్సిపల్ లోని 36 వార్డులలో అత్యధిక స్థానాలలో గులాబీ జెండాను ఎగురవేస్తామని చెప్పారు. పార్టీ బలపర్చిన చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ళ నర్సింలు సారధ్యంలో మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ కోట్రిక విజయలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## బిజ్వార్‌లో మల్లికార్జున స్వామి భ్రమరాంబల కల్యాణోత్సవం

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**తాండూరు జనవరి 30 ప్రజా జ్యోతి :**
తాండూరు మండలం బిజ్వార్ గ్రామంలో నిర్వహించిన శ్రీ మల్లిఖార్జున స్వామి భ్రమరాంబల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా జరిగిన జాతర ఉత్సవాలలో స్వామివారికి హోమాలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు కిష్టప్ప మాట్లాడుతూ ఈ జాతర ఉత్సవాలు గత 30 సంవత్సరాలుగా మా నాన్న ఎల్లప్ప ప్రారంభించారని చెప్పారు. అప్పటినుండి జరిగే ఈ జాతర ఉత్సవాలు ప్రతి ఏటా కూడా వేలాదిగా భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. ఉదయం జరిగిన స్వామి వారి కల్యాణోత్సవం లో శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబల తరపున కిష్టప్ప విజయ దంపతులు, బసంతు శ్రీలత దంపతులు, బాలరాజ్ మమత దంపతులు, మహేష్ శిరీష దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని డోలు బాజా భజంత్రీల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, సీనియర్ న్యాయవాది బస్వరాజ్,మాజీ సర్పంచ్ సాయిలు, యువకులు మహిళలు భక్తులు దళితులున్నారు.

## వికారాబాద్ జిల్లాలో మండల సమాఖ్యల బలోపేతానికి శిక్షణ, సమీక్ష సమావేశం





**వికారాబాద్, జనవరి 30(ప్రజా జ్యోతి) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని మండల సమాఖ్యల బలోపేతం కోసం విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. మహబూబ్‌నగర్ జిల్లా మహా సమాఖ్య నుండి వచ్చిన సీనియర్ సంఘ వనరుల వ్యక్తులు మూడు బృందాలుగా (ఆరుగురు) ఏర్పడి, వికారాబాద్ జిల్లాలోని 15 మండల సమాఖ్యలకు జనవరి 20 నుండి 29, 2026 వరకు శిక్షణ అందించారు. ఈ శిక్షణలో మండల సమాఖ్యల నిర్వహణ విధానం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, మండల సమాఖ్యల విధి విధానాలపై మండల సమాఖ్య కార్యనిర్వాహక సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా జనవరి 30, 2026న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో 15 మండల సమాఖ్యల కార్యక్రమ నిర్వాహకులు, మండల సమాఖ్య అధ్యక్షులు, లెక్కల నిర్వహణ బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని మండల సమాఖ్యలను బలోపేతంగా నిర్వహించాలని సూచించారు. కమిటీలుగా ఏర్పడి సామాజిక అంశాలపై చర్చలు జరపాలని, ప్రతి మండల సమాఖ్య తమ గ్రామ సంస్థ భవనాలను నిర్మించుకోవాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం నుండి జిల్లా కార్యక్రమ నిర్వాహకులు కరుణాకర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింలు, జిల్లా కార్యక్రమ నిర్వాహకులు నర్సింలు, కార్యక్రమ నిర్వాహకురాలు సవిత పాల్గొన్నారు. జిల్లాలోని 15 మండలాల కార్యక్రమ నిర్వాహకులు సమావేశానికి హాజరయ్యారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు గిఫ్ట్స్ అందజేత



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 30 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ లో గల బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్థ నిర్వాహకులు క్రిస్ అక్క, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెతెల్ గాస్పల్ సంస్థ విద్యార్థులకు ట్యూషన్ ఇంచార్జ్,ఆదామ్, టీచర్ తరుణ్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్యూషన్ ఇన్చార్జ్,టీచర్ ఆదామ్,టీచర్ తరుణ్ మాట్లాడుతూ తెల్ల దొరల బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించేందుకు ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని వారిని ప్రతినిత్యం తలుచుకుంటూ వారి అడుగుజాడల్లో భారతీయులు నడవాలన్నారు. భారతీయులందరికీ భారత స్వాతంత్ర్య సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని గ్రంథాల కన్నా గొప్పదైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారత రాజ్యాంగాన్ని మనం గౌరవిస్తూ ఆ మహానుభావులు చూపిన దారిలో నడుస్తూ భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు ఈ బహుమతులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

## జాతిపిత గాంధీకి ఘన నివాళులు అర్పించిన ముద్దం నరసింహ యాదవ్




ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

**బోయిన్ పల్లి, జనవరి 30.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని హెచ్ ఏ ఎల్ పార్కులో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం బోయిన్ పల్లి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గందె శంకర్, అశోక్ గుప్తా, ఎలు కంటి పూర్ణచందర్, శ్రీనివాస్ గుప్తా, శ్యాంసుందర్, రామకృష్ణ, హరిబాబు, ఓం ప్రకాష్, నాగిశెట్టి, రాంబాబు సార్, పిట్ల రాజు, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, అశోక్, దేవేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వార్తలపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 30(ప్రజా జ్యోతి) :** జిల్లాలో నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంబంధిత వార్తలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుధీర్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రచురితమయ్యే రాజకీయ వార్తలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. దినపత్రికలు, స్థానిక టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే వార్తలను నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్న అంశాలను వెంటనే గుర్తించాలని సూచించారు. అనుమానిత పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలు, అనధికారిక ప్రకటనలపై అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. మీడియా సెంటర్‌కు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో వాసుచంద్ర, డీపీఆర్ఓ చెన్నమ్మ, ఈడీఎస్సీ కార్పొరేషన్ బాబు మోసెస్, అసిస్టెంట్ పీఆర్ఓ ప్రభాకర్, తహసిల్దార్ ఆనందరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**పెద్దేముల్ జనవరి 30 ప్రజా జ్యోతి :** భారత స్వతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకుడు టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్, పలువురు కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలోని మహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి శాంతిని కోరుకున్న మహనీయుడు మహాత్మా గాంధీ అని చెప్పారు. అంతటి గొప్ప నేత మన దేశంలో పుట్టడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడగాల బుజ్జమ్మ, కోట్ పల్లి మర్కెట్ కమిటీ డైరక్టర్ ఎక్బల్, కాంగ్రెస్ గ్రామా కమిటీ అధ్యక్షుడు డి. వై.నర్సింలు వార్డు సభ్యులు ఎర్ర వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లా శ్రీనివాస్ రెడ్డి,పుర్గుర్తి నరసింహ రెడ్డి,కోళ్ల పెంటప్ప, పడగల రాజు బ్యాగరి మల్లేషం, డి.చంద్రశేఖర్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి ఘన నివాళులు..



**కాప్రా, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ ప్రధాన కూడలిలో గల గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం అందించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వజన హితమే తన మతమని చాటిన గాంధీజీ ఆదర్శాలు నేటి భారతదేశానికి ఎంతో అవసరమని తెలిపారు. యువత అహింసా మార్గంలో నడుచుకుని గాంధీ ఆశయాల వెలుగులో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## 26వ, వార్డ్, బీజేపీ,కౌన్సిలర్, అభ్యర్థి, మామిండ్ల. అమర్ష, లక్ష్మిరాజం, నామినేషన్.

వేములవాడ, జనవరి, 30:(ప్రజాజ్యోతి ).
వేములవాడ,పట్టణంలోనిభగవంతరావు నగర్, 26వ,వార్డ్,అభ్యర్థిగా, మామిండ్ల.అమర్షలక్ష్మిరాజం, శుక్రవారంరోజున,అట్టాహాసమగా,తనమద్దత్తుదారులతో,నామినేషన్ వేశారు...





ఈసందర్భముగాఅమర్షలక్ష్మిరాజం,మాట్లాడుచు, 26వ,వార్డ్ ను కేంద్రమంత్రి,బండి.సంజయ్ కు మార్,ప్రతాప.రామక్రిష్ణ,ఆశీస్సులతో, అన్నివిధాల,అభివృద్ధిచేస్తాం, వార్డ్ ప్రజలుకుఏ,సమస్యవచ్చిన, నాసమస్యగాభావించి,పరిస్కారం చేస్తాను, నేను మొట్ట మొదట గా చిన్నవయసులో, మీ ఆశీషలతో బీజేపీఅభ్యర్థిగాపోటీచేయుచున్నాను,చదువుకున్న,విద్యావంతురాలుగాఅన్నివిధాలప్రజశ్రేయచుకొరకు,పాటుపాడుతననిచే ప్పారు...
ఇట్టికార్యక్రమంలోబీజేపీసీనియర్ నాయకులు,అన్నం.నరసయ్య,మామిండ్ల. వేణు, మామిండ్ల. మల్లయ్య, మద్దత్తు దారులు, అభిమానులు, పాలుగోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

కరీంనగర్ టౌన్, జనవరి 30( ప్రజాజ్యోతి)
42వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖలీద్ ఆలీ వారి అనుచరులు 20 మందితో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.
వీరికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో నగరం ఎంతగానో అభివృద్ధి



చెందిందని.. ఈ రెండేళ్ల కాంగ్రెస్ , బిజెపి ప్రభుత్వాల పాలనలో కరీంనగర్ ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెందుతుందని .. మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు నందెల్లి మహిపాల్, మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మైనార్టీ పట్టణ యువత అధ్యక్షులు నవాజ్ హుస్సేన్, నాయకులు సుధాకర్ రావు, ఎండి గౌసుద్దీన్, సిద్దిక్, సోయబ్ , కబీర్ ఖాన్, ఇర్ఫాన్, సైఫ్, ఫరూక్, అయూబ్, అంజద్, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

## భాజపా బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వడ్నాల శేఖర్ నామినేషన్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 30 (ప్రజాజ్యోతి )
బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మరియు బిజెపి ఎల్లారెడ్డిపేట మండలం ప్రధాన కార్యదర్శి శ్రీ నంది నరేష్ మరియు కృష్ణ హరి, ప్రజాప్రతినిధులు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు రహిత సమాజానికి అవగాహన ముఖ్యం

చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):
కుష్టు రహిత సమాజానికి అవగాహన ముఖ్యమని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి సుధా రాజేంద్ర అన్నారు. చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం " స్పర్శ లెప్రసి అవేర్నెస్ క్యాంపియన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లెప్రసీ రహిత




సమాజాన్ని ఆవిష్కరించాలంటే ప్రతి ఒక్కరు కూడా వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తొలి దశలోనే స్పర్శ లేని, రాగి రంగు లేదా తెలుపు రంగులో మచ్చలు గుర్తించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న చికిత్సను తీసుకోవాలన్నారు. అంగవైకల్యం గురికాకుండా కాపాడాలని ఈ వ్యాధితో బాధపడుతున్న వారిపై ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీ కీర్తన, డాక్టర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటస్వామి, డిపిఎమ్ఓ ప్రకాష్, మహిళా పర్యవేక్షకురాలు జి.శ్రీదేవి, పర్యవేక్షకులు జాకీర్ హుస్సేన్, ల్యాబ్ టెక్నీషియన్ సూర్య, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

**వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోండి**
**క్షేత్ర స్థాయి పర్యవేక్షణ మరింత పెంచాలి.**
**జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్**

కరీంనగర్ బ్యూరో, జనవరి30( ప్రజాజ్యోతి)
జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడే లా సమగ్ర చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత ఘటనలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు అర్హులైన అందేలా చర్యలు తీసుకోవాల ని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెంచాలని సూచించారు. ఎస్సీ వర్గాల విద్యా ప్రగతి, ఆర్థిక సాధికారత,



జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న విద్య, ఉపాధి, గృహనిర్మాణం, ఆరోగ్యం, సామాజిక భద్రత పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్‌ల పంపిణీ, హాస్టళ్ల వసతులు, స్వయం ఉపాధి యూనిట్లు, ఆర్థిక సహాయం, భూ సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఎస్సీ–ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అట్రాసిటీ కేసులపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విచారణ వేగవంతం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్సీ–ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, ఆర్డీవో కె మహేశ్వర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు నాగైలేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అనిల్ ప్రకాష్, ఏసీపీ వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోట్లకు పడగలెత్తిన సునీల్ రావు.

- తెలంగాణలోని ఏ నేతకు లేని అధునాతన భవంతి
- వందల కోట్లు అక్రమంగా సంపాదన
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- 42 డివిజన్లో డాక్టర్ రాజన్న భారీ ర్యాలీ..

కరీంనగర్ టౌన్, జనవరి 30 (ప్రజాజ్యోతి)
కరీంనగర్లో డొక్కు స్కూటర్ పై తిరిగిన మాజీ మేయర్ సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా సంపాదించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా అర్జించి వందల కోట్లకు పడగలెత్తాడని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని తెలంగాణలో ఏ రాజకీయ నేత నిర్మించని విధంగా అధునాతన భవనాన్ని వందల కోట్లు పెట్టి నిర్మించుకున్నారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ లోని 42వ డివిజన్ భగత్ నగర్ లో డాక్టర్ రాజన్న నామినేషన్ దాఖలు చేసేందుకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు నృత్య ప్రదర్శనలు వందలాది మంది డివిజన్ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ మాట్లాడుతూ సునీల్ రావు మేయర్ గా ఉన్న సమయంలో కరీంనగర్ ప్రజలను జలగలాగా పీకుతున్న అవినీతిపరుడు సునీల్ రావని ధ్వజమెత్తారు. ఆయన అవినీతి కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అని ఈసారి డివిజన్ ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాంటి వ్యక్తికి రాజకీయాల్లో స్థానం ఉంచవద్దని ప్రజలంతా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని నీతి వాక్యాలు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. సునీల్ రావ్ బాగోతాన్ని



వీడియోలతో సహా నిజాయితీపరుడు మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు బయటపెట్టిన సునీల్ రావుకు సిగ్గు రాలేదని మండిపడ్డారు. కరీంనగర్ లో బిల్డింగ్ కట్టినా అపార్ట్మెంట్ కట్టినా దుకాణం పెట్టినా దౌర్జన్యంగా కప్పం వసూలు చేసిన అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావని విమర్శించారు. ఇతరుల జేబులో చేతులు పెట్టి డబ్బులు లాక్కున్న గజదొంగ సునీల్ రావని ఆరోపించారు. 42వ డివిజన్లో కాంగ్రెస్ నుంచి డాక్టర్ రాజన్న పోటీ చేస్తుండడంతో సునీల్ రావులో వణుకు మొదలైందని ఓడిపోత ననే భయంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. సునీల్ రావుకు డివిజన్ ప్రజలు కారు కాల్చి వాత పెట్టి బండకేసి కొట్టాలని అలాంటి వ్యక్తిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మళ్లీ గెలిస్తే సునీల్ రావు అవినీతి మరింత రెట్టింపు అవుతుందని ప్రజలంతా విషయం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆఫీసర్ గా పని చేసిన మంచి వ్యక్తి నిజాయితీపరుడు డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని రాజేందర్రావు పేర్కొన్నారు. తనపై వ్యక్తిగతంగా దూషణలకు దిగుతూ



ఆరోపణలు చేయడం దారుణమని ఆయనకు రాజకీయ విలువలు లేవని ఎవరిని పడితే వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మా తండ్రి జగపతిరావు దగ్గర శిష్యుడిగా పనిచేసి మా కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. డివిజన్ ప్రజలు కూడా ఆయన నమ్మడం లేదని ఆయనకు ఓటమి భయం పట్టుకుందని రాజేందర్రావు పేర్కొన్నారు. కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చిత్తుచిత్తుగా సునీల్ రావు ఓడిపోవుతున్నారని తెలిపారు. నీతిగా నిజాయితీగా వ్యవహరించే డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కోరారు. అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావు నుంచి డివిజన్ ను ప్రజలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజన్న గడ్డం విలాస్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బట్టు వరప్రసాద్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల జనవరి 30 (ప్రజాజ్యోతి )
రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాల్లో పర్యటించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు



సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వసతులను గురించి తెలుసుకొని స్థానికంగా ప్రజలకు అన్ని రకాల మందులు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ మారుమూల గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు అలాగే ఎల్లారెడ్డిపేట ప్రాథమిక కేంద్ర భవనంలో రెండు మండలాల వైద్య సిబ్బందికి కలిపి గర్భిణీ సేవలు మరియు అసంక్రమిత వ్యాధుల గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ రివ్యూ మీటింగ్ లో గర్జనపల్లి, వీర్నపల్లి, నారాయణపూర్, బొప్పాపూర్, గొల్లపల్లి తదితర సబ్ సెంటర్స్ లలో వైద్య సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని నమోదు అయిన గర్భిణీ స్త్రీలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ కొరకు ప్రోత్సహించాలని తెలిపారుఅలాగే అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం పూర్తి కొరకు ఇంకో నెల రోజుల లోపు 30 సంవత్సరాలు పైబడిన వాళ్లందరూ తమ తమ ఆశ ఏఎన్ఎం కార్యకర్తలు సంప్రదించి వారికి అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులకు ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేసుకొని వ్యాధిని అరికట్టుకోవాలని ప్రజలందరికీ తెలియజేయాలని ఆశ ఏఎన్ఎం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అలాగే ఈ వ్యాధులకు సంబంధించి అనుమానిత ప్రజలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిపేట లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల నందు విచ్చేసి ఇంకా పై పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని తెలిపారు.
ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే ఆ వ్యాధికి తగ్గట్టుగా అందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల నందు లేదా గ్రామీణ ప్రజలకు సబ్ సెంటర్ ఆశ ఏఎన్ ఎం కార్యకర్తల ద్వారా ప్రతినెల ఉచితంగా అందుబాటులోకి ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత గారితో పాటు జిల్లా డేటా మేనేజర్ ఈ కార్తీక్ గారు, మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజుమ్ డాక్టర్ బాలకిషన్ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ మండలంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

ముస్తాబాద్, జనవరి 30
( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ నామాపూర్ లో శుక్రవారం ఈరోజు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లచ్చులా , మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి తెలిపారు. ప్రారంభ రోజున మహిళల విభాగానికి సంబంధించిన క్రీడా పోటీలు నిర్వహించగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. మహిళల ఖో–ఖో పోటీల్లో నామాపూర్ జట్టు ప్రథమ స్థానం, చికోడ్ జట్టు ద్వితీయ స్థానం సాధించగా, మహిళల కబడ్డీ పోటీల్లో ముస్తాబాద్ జట్టు ప్రథమ స్థానం, అవునూర్ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్‌లో పోతుగల్ క్లస్టర్‌కు చెందిన కుర్ర గీత ప్రథమ స్థానం, ముస్తాబాద్ క్లస్టర్‌కు చెందిన పుల్లూరు రచన ద్వితీయ స్థానం సాధించారు. షాట్‌పుట్‌లో బంధనకల్ క్లస్టర్‌కు చెందిన బుచ్చెల్లి హృతిక ప్రియదర్శిని ప్రథమ స్థానం, నామాపూర్ క్లస్టర్‌కు చెందిన గొడుగు మానస ద్వితీయ స్థానం సాధించారు. 100 మీటర్ల





పరుగుపోటీలో చికోడ్ క్లస్టర్‌కు చెందిన శ్రావణి ప్రథమ స్థానం, మద్దికుంట క్లస్టర్‌కు చెందిన మణి హర్షిణి ద్వితీయ స్థానం సాధించగా, 200 మీటర్ల పరుగుపోటీలో నామాపూర్ క్లస్టర్‌కు చెందిన వైష్ణవి ప్రథమ స్థానం, మద్దికుంట క్లస్టర్‌కు చెందిన మణి హర్షిణి ద్వితీయ స్థానం సాధించారు.
ఈ కార్యక్రమంలో నామాపూర్ గ్రామ సర్పంచ్ మదాసు ఆంజనేయులు, ఉప సర్పంచ్ కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి, క్రీడా పోటీల సహకార దాత ఏళ్ల బాల్ రెడ్డి , పీఈటీలు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్, శ్యామ్, పరశురాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. విజేతలైన జట్లను నిర్వాహకులు అభినందించగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారిణిని ప్రోత్సహించారు. ఈ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ముస్తాబాద్ మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సాధారణ, వ్యయ పరిశీలకులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 30 (ప్రజా జ్యోతి )
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల



సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ లో ఉన్న సిబ్బంది వద్ద ఉన్న వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 20 లక్షల డబ్బులు సీజ్ చేశామని, తదుపరి విచారణ కోసం పోలీసులకు అప్పగించామని అధికారులు తెలిపారు.తనిఖీలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి తదితరులు ఉన్నారు.

## భారీర్యాలీతోమామిండ్ల.జమున-కనుకయ్యనామినేషన్...

వేములవాడ, జనవరి 30:( ప్రజాజ్యోతి).
వేములవాడ పట్టణం మున్సిపల్ ఎన్నికల్లో 26 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ,అభ్యర్థిగా,మామిండ్ల.జమన–కనుకయ్య కౌన్సిలర్గానామినేషన్ దాఖలు చేశారు. 26వవార్డునుండిమద్దతుదారులతోసహావార్డుప్రజలుభారీసంఖ్యలో ర్యాలీగా మున్సిపల్ ఆఫీసు వరకు వచ్చి మద్దతు తెలుపగా నామినేషన్ దాఖలు చేశారు...



అనంతరంమామిండ్ల.జమున–కనుకయ్య మాట్లాడుతూ గతంలో నావెన్నంటూఉండినాకుసహకరించిన,వార్డుప్రజలకుమళ్లీకూడాపిలవగానే ఉత్సాహంతో నాకుమద్దతుగా ఇంతదూరంవచ్చి నాకు మద్దతు తెలిపిన నా వార్డు ప్రజలకునాయకుడిగాకాదు,సేవకుడిగానేనుఅందుబాటులోఉంటూ వార్డు ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు... భారీమెజార్టీతోనన్నుగెలిపించాలని వార్డు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని,26వ,వార్డు ప్రజలను కోరారు.... ఈ కార్యక్రమం లో మంతెన. సంతోష్, చందనం.శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి,చిట్నేని. రాధ కిషన్ రావు, తీగల. హరీష్, పబ్బ.శ్రీకాంత్,మామిండ్ల.గంగరాజు,మామిండ్ల. దీపక్, కనపర్తి సుధాకర్,టిఆర్.ఎస్.పార్టీనాయకులు,వార్డు ప్రజలు, నాయకులు పాల్గొన్నారు....

## బోట్లవనపర్తిలో వనదేవతల జాతర

ధర్మారం,జనవరి30 ( ప్రజా జ్యోతి న్యూస్):
మండలంలోని బోట్లవనపర్తి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవతల మొక్కులు చెల్లించడానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.జాతరకు వచ్చిన భక్తులకు సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ మోటపలుకుల అశోక్,సర్పంచ్ సంఘ రంజిత్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించారు.సమ్మక్క సారలమ్మ కు కర్రే లక్ష్మణ్ 60 వేల విలువగల రెండు



కమాన్ లు నిర్మించారు.గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవతలకు నంది మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కమాన్ నిర్మించిన దాత కర్రే లక్ష్మణ్,మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి లను మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాకాల రాజయ్య,ఆకారి సత్యం,ఆవుల శ్రీనివాస్,నాడెం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ వాలుక రామయ్య,మాజీ డైరెక్టర్ మోర కొమురయ్య,వైస్ ఛైర్మన్ ధారవేణి రమేష్, కోశాధికారి తాడురీ.రఘు వార్డు సభ్యులు రెడపాక లక్ష్మణ్, ఆకారి అనిల్,మాజీ వార్డు సభ్యులు రెడపాక పోచయ్య, కల్లెపెల్లి లింగయ్య, ధోనురి చంద్రమౌళి,మోటపలుకుల రాజేశం,దుస. సంతోష్,బోట్ల సాధి,బోడిగా శ్రీనివాస్,బోట్ల శేఖర్,ధారవేణి మహేష్,కాల్వ ప్రశాంత్,బొంగానీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో పౌర హక్కుల దినోత్సవం




చొప్పదండి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మన్మిత్ సింగ్, గ్రామపాలనధికారి, గ్రామసర్పంచ్, గిర్దావర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేందర్, వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న తహసిల్దార్ శ్రీనివాస్

ధర్మారం,జనవరి30(ప్రజా జ్యోతి న్యూస్):
దొంగతుర్తి గ్రామంలో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ దేవతలను ధర్మారం తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సపరివార సమేతంగా దర్శించుకొన్నారు.వారికి కోయ పూజారులు ప్రసాదం అందజేశారు.



ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మెన్ లైశెట్టి రాములు,మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, ఉప సర్పంచ్ తమ్మడవేణి రాజయ్య,వార్డు సభ్యులు దాడి సదయ్య, కొమ్మ శ్రావణి పరమేష్,మాజీ ఎంపిటీసీ చొప్పరి చంద్రయ్య, అనుమాల సాగర్,పల్లపు ప్రసాద్,తమ్మడవేణి రవీందర్,మాజీ వార్డు మెంబర్ ముత్యాల శేఖర్, జుంజిపల్లి రమేష్,బాలసాని లింగయ్య, తిరుపతి గ్రామస్తులు,కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల వితరణ



**సత్తుపల్లి జనవరి30(ప్రజా జ్యోతి )** ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఓ నిరుపేద కుటుంబానికి సత్తుపల్లి ప్రాంతానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకల్ల సుధారాణి అండగా నిలిచారు. శుక్రవారం ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసరాలు అందించారు.. పట్టణానికి చెందిన రాజీవ్ కాలనీ లో సత్యవతి అనే ఆమె అనారోగ్యంతో మంచాన పడి పూట గడవటం కష్టమైంది మరో కుటుంబం గోపి సింగ్ ఫిట్స్ వ్యాధి వల్ల పనికి వెళ్లలేని స్థితిలో ఉన్నాడు ఇతను వృత్తిరీత్యా దినసరి కార్మికుడు. కొద్దిరోజులుగా సరైన పని లేక ఇంటి వద్ద ఉంటున్నాడు. పూట గడవడం కూడా కష్టమైపోతోంది. అతడికి భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో వీరి పరిస్థితి తెలుసుకున్న సుధారాణి శుక్రవారం ఈ రెండు కుటుంబాలకు బియ్యం, నెలకు సరిపడా నిత్యవసరాలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ విధంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం పట్ల పలువురు ఆమెను అభినందిస్తున్నారు.

### తెలుగు ఒలంపిడ్ ప్రతిభా

## పరీక్షలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**సత్తుపల్లి జనవరి30(ప్రజా జ్యోతి)** లిటిల్ చాంప్స్ ఎడ్యూ అకాడమీ వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రస్థాయి తెలుగు ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందుకున్నారని, కళాశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు శుక్రవారం తెలియజేశారు. టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య, షేక్ ఆస్పియా, నక్క భవిష్య కృష్ణ జాగృతి లకు గోల్డ్ మెడల్ మరియు ప్రశంస పత్రం బహుమతులుగా అందుకోవడం జరిగిందని, అదేవిధంగా సుమారు 35 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్య తో పాటు వివిధ రకాల నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించి, భవిష్యత్తులో అన్ని వాటిపై అవగాహన కల్పించేందుకు మెరుగైన విద్యను అందిస్తున్నామని అన్నారు. విజేతలను టాలెంట్

## పాఠశాల విద్యార్థులకు స్పర్శ,లెప్రసీ పై అవగాహన



**సత్తుపల్లి జనవరి30(ప్రజా జ్యోతి)** పట్టణంలోని అయ్యగారి పేట యుపిఎస్ పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 30 నుండి డిసెంబర్ 13 వరకు చేపట్టిన స్పర్శ,లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటరానిది కాదని,అలానే అంటువ్యాధి కాదని, గాంధీజీ వర్ధంతి నాడు కుష్టు వ్యాధి నిర్మూలనకు తమవంతు కృషి చేస్తామని వాగ్దానం చేస్తూ కుష్టి వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండకుండా,వారితో ప్రేమతో నడుచుకుంటూ వారికి చికిత్స అందేలా మన వంతు సాయం చేయాలని కుష్టు వ్యాధి ఆరు నెలలలోనే నయమవుతుందని,శరీరంపై వచ్చే మచ్చలు వచ్చినా, కాళ్లు చేతులు తిమ్మిర్లు పట్టినా,దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్లో చూయించుకుంటే చేతులు, కాళ్లు వంకర్లు పోకుండా జాగ్రత్త పడవచ్చు అంటూ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు చిన్నారులు ఉన్నారు.

## చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

– మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జనవరి 30 ప్రజా జ్యోతి :** చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ లో ముఖ్యమంత్రి కఫ్-2026 మండల స్థాయి క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో పాటు ఆటలు ఆడి ఉత్సాహరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....గ్రామాల నుంచి పట్టణాల వరకు క్రీడలలో సత్తా చాటాని సూచించారు. నేలకొండపల్లి గురుకుల విద్యార్ధిని రూప జాతీయ స్థాయి .బాక్సింగ్ కు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాలలో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలుర, బాలికలకు పోటీలలో సత్తా చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కఫ్ ను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్లు, వివిధ పార్టీల నాయకులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే రాస్తారు

– బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి



**పినపాక,జనవరి 30(ప్రజాజ్యోతి):** కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులకు కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను చేసేది విచారణ కాదన ఇది ప్రతీకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ తరహా విచారణలు చేపడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి, నాయకులకు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇది న్యాయ ప్రక్రియ కాదని, ప్రతీకార చర్యలేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలమని, నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపివేయలేరని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ రాజకీయ దురుద్దేశపూరిత చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్, దాట్ల వాసు బాబు, గుమ్మడి గాంధీ, రవి శేఖర్ వర్మ, చింతపండు సత్యం, చెన్నకేశవులు, జహంగీర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో

## జాతిపిత మహాత్మా గాంధీ గారి 78 వ వర్ధంతి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించనైనది ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనమండలి మాజి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,మరియు ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సత్యం,అహింస,సత్యాగ్రహం అనే విలువలతో ప్రపంచ వ్యాప్తంగా నైతిక రాజకీయానికి మార్గదర్శి అని , గాంధీ ఐడియాలజీ లేకుండా దేశం ఇంతటి ప్రశాంతతను పొందేది కాదని,మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాలో నల్లజాతీయులు హక్కులు సాధించిన, నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు తెచ్చినా మాత్మని అహింసా మార్గమే వారు ఆదర్శంగా తీసుకున్నారని, గాంధీ లేకుండా దేశ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర సంవత్సరములు గడిచాక గాంధీని హత్య చేసిన గాడ్సేని కీర్తిస్తూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు భారతజాతి నైతికత మీద దాడి చేయడమే అని అస్పృశ్యతకు వ్యతిరేకంగా గాంధీ పెద్ద యుద్ధం చేసిన మహానుబావుడని కొనియాడారు.అన్ని జాతులు మతాలు కలగలిసి సమైక్యంగా జీవించాలనే ఆకాంక్ష కోసం ఆయన చెల్లించిన మూల్యం-ప్రాణం,ప్రజాస్వామ్యంలో హింసను , హత్య చేసిన వారిని కీర్తించడం అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీయడమే అని అన్నారు. మనం అందరం గాంధీ చూపిన మార్గంలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వాడేబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి కొంటేముక్కల నాగేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, బండి మాధవరావు,దోన్ వాన్ వెంకట్ రావు, ఫజల్,లింగాల రవికుమార్,విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కోనేటి నారాయణ, వసీం,నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,బెజ్జం గంగాధర్,జాని,నల్లమోతు రవి,బచ్చలకూరి నాగరాజు,వీరయ్య గౌడ్,పర్వత శ్రీనివాస్,బబ్బూరి నరేందర్,మేరుగు రత్నారాజు,నారపోగు సుదర్శన్,రమణ ,యశ్వంత్,బిక్కసానిస్వరూప, మంగ బలుసు లక్ష్మీ,చంద్రిక, సుగుణ,భవాని,నీలవేణి, దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కుష్టు వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది
- కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు
- మహాత్మాగాంధీ మార్గదర్శకాలు పాటించడమే వారికిచ్చే ఘన నివాళి
- జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు,సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష,ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం,సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించారన్నారు.కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు.మందులతో పూర్తిగా నయమయ్యే జబ్బుని, కుష్టు రోగులకు సహాయంగా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు.కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు.కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు.కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రామారావు,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్,అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క.



**నేలకొండపల్లి, జనవరి 30 ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదీలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క ఆవిష్కరించారు. శుక్రవారం సమ్మక్క -సారక్క ల జాతర వద్ద ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్ ఎక్స్‌ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు... ప్రస్తుత పరిస్థితులలో మంచి అంశం పై సదస్సు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జాతర లో “సేవలు అందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కాలేజీ ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఈసం నారాయణ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి బాధ్యత నాది.. గెలిపించే బాధ్యత మీది

– బీసీలకు పెద్ద పీఠ వేసిన పార్టీ కాంగ్రెస్ – ఇల్లందులో కాంగ్రెస్ భారీ ర్యాలీ







**ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నాదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. స్థానిక గోవింద్ సెంటర్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్ద పీఠ వేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళ సాధికారిత దృష్ట్యా మున్సిపాలిటిలో మహిళ సోదరిమణులను ప్రాధాన్యత ఇస్తూ పోటిలో ముందు వరుసలో నిలిపామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మున్సిపాలిటి ప్రజానికం మోసపోవద్దని కోరారు. బిఆర్ఎస్ పార్టీ వారికి ఓటు వేసే ఈ ప్రాంత అభివృద్ధి శూన్యమని, ప్రజలు అలోచించి వారిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. అభివృద్ధికి నిధులు తెచ్చేది నినేనని, ఇచ్చేది మన ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అభ్యర్థులను కాదని, కాంగ్రెస్ పార్టీని చూసి గెలుపించాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, సన్నబియ్యం, మహిళ స్వయం సహయక సంఘాలకు వడ్డీలేని ఋణాలు, ఇందిరమ్మ ఇళ్ళతో పాటు మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిదంగా ఏప్రిల్ నెలలో మరోమారు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని గుర్తు చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి కొండపల్లి గణేష్, సతీమణి, మాజీ కౌన్సిలర్ కొండపల్లి సరిత కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, ఐఎన్టీయుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్ సీజ్

– సర్పంచ్ సమాచారంతో స్పందించిన రెవెన్యూశాఖ



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరు గోదావరి ఒడ్డు సమీపంలో ఇసుక అక్రమారులు నిల్వచేసిన ఇసుక స్టాక్ పాయింట్ ను తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గోదావరి ఒడ్డున తాళ్లగొమ్మూరు ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంతో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ స్పందించి రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో ఆరి వీర్రాజు, జీపీవో ప్రసాద్, వెంకన్నలు సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుక స్టాక్ పాయింట్ ను సీజ్ చేశారు. మహిళా సర్పంచ్ అయినప్పటికీ ధైర్యంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఇలాంటి చర్యలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పల్లెప్రకృతి వనంలో సమాధి నిర్మాణం



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** ప(?)ల్లెల్లో పచ్చదనం పెంపొందించడానికి, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనాలు ఇప్పుడు స్మశానవాటికలుగా మారుతున్నాయి. తాజాగా మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతివనంలో చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారాలు చేసి అక్కడే అక్రమంగా సమాధి నిర్మాణం చేపట్టిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సారపాక ముత్యాలమ్మపేటకు చెందిన ఓ మహిళ మృతిచెందగా ఆమెను తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతి వనంలో దహనం చేసి అక్కడే ఆ మహిళ కుటుంబ సభ్యులు సమాధిని సైతం అక్రమంగా నిర్మించారు. ఈ తంతు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కి శుక్రవారం తెలియడంతో హుటాహుటీన పల్లెప్రకృతివనం వద్దకు చేరుకుని అక్రమంగా నిర్మించిన సమాధిని పరిశీలించారు. ఈ సమాధి నిర్మాణానికి సంబంధించి ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్సైలకు ఫిర్యాదు చేస్తామని తక్షణమే ఈ సమాధి తొలగిస్తామని వివరణ ఇచ్చారు.

## 14వ వార్డులో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ప్రచారం

### అభ్యర్థి దీప్తి రాకేష్‌రావుకు ప్రజల ఆశీర్వాదం

పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి): పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డులో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి





దీప్తి రాకేష్‌రావు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడగట్టారు. అదేవిధంగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజలు అభ్యర్థిని ఆశీర్వదిస్తూ తమ ఓటు మీకేనని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ముస్లిం ప్రాంతంలో నిర్వహించిన ప్రచారంలో ముస్లిం పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి దీప్తి రాకేష్‌రావును ఆశీర్వదించారు. దీనితో అభ్యర్థి హర్షం వ్యక్తం చేశారు.వార్డు ప్రజల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని దీప్తి రాకేష్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జాకీర్ అలీ, పాడి భగవాన్ రెడ్డి, బండి వెంకటేష్, బీయబాని, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వైపు ప్రజా ప్రవాహం

### బిఆర్ఎస్ లోకి దుబాసి వెంకటస్వామి

పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి): పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ





ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరడం జరిగింది.వారితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన బొచ్చు సతీష్, దండ్ర వెంకట్, ఒంటేరు బాబురావు, కోగిల సుధాకర్ తదితరులు కూడా బిఆర్ఎస్ లో చేరారు. చేరిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని, అందుకే నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పరకాల నియోజక వర్గంలో బిఆర్ఎస్ మరింత బలపడుతుందని, రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఫామ్-ఏ అందజేత

పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):



పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచనల మేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రవికి బీఆర్ఎస్ పార్టీ ఫామ్–ఏను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలి పాల్గొని పార్టీ తరఫున ఫామ్–ఏను సమర్పించారు.

## హార్వర్డ్ వర్సిటీలో సీఎం రేవంత్ శిక్షణ

మొదటిపేజీ తరువాయి..

భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# లక్షలాదిగా భక్తజనం



మొదటిపేజీ తరువాయి..

తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ÷శిడారం ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు. దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైనట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు. వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు,కుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్కరైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది. వన దేవత మన దేవత జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేసే ఈ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతరకు దేశం నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివస్తున్నారు. జాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురుచూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయి. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తుల సందడి నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. జాతర ప్రాంగణం అంతటా వైద్య బృందాలు అప్రమత్తంగా సేవలందిస్తుండగా, క్యూ లైన్ల వద్ద వాలంటీర్లు నిరంతరం భక్తులకు సహకారం అందిస్తున్నారు. భక్తుల రద్దీని తట్టుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థంగా కొనసాగుతున్నాయి.మేడారం మహా జాతరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలందిస్తున్నారు. సమ్మక్క? సారలమ్మ గద్దెల వద్ద, క్యూ లైన్లలో భక్తులకు సహాయం చేయడం, జంపన్న వాగు వద్ద సూచనలు ఇవ్వడం, తప్పిపోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలతో వాలంటీర్లు జాతరలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తల్లులను దర్శించుకున్నారు. మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ అమ్మవార్లను దర్శించుకున్నారు .మంత్రి శ్రీమతి సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ సమ్మక్క-సారలమ్మలకు తులాభారం సమర్పించి తల్లులను దర్శించు కున్నారు .ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి దర్శనాలు మరింత సులభంగా, వేగంగా జరుగుతున్నాయని, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు.

## మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకులు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ



వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్యం÷-ర సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.

## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

మొదటిపేజీ తరువాయి..

సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947



నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

మొదటిపేజీ తరువాయి..

దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్లు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్



గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది. చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## ఎడ్ సెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీధర్ బాబు

మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలోని తన ఛాంబర్ లో టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తో కలిసి ప్రసారాల వివరాలు తెలిపే



షెడ్యూల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎడ్ సెట్ లో ఉన్నతమైన ర్యాంకులు సాధించేందుకు టి-సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా బీఈడీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రధాన్యత నిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. టి-సాట్ కంటెంట్ సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫాం ద్వార అందుబాటులో ఉంటుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. తెలంగాణా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకు టి-సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, మే నెలలో జరిగే ఎడ్ సెట్ పరీక్ష కోసం అభ్యర్థులను సిద్ధం చేసేందుకు పిబ్రవరి రెండవ తేది నుండి మే 11వ తేది వరకూ రోజుకు నాలుగు గంటల పాటు 392 ఎపిసోడ్స్ ప్రసారం చేస్తున్నామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. .బయాలజీ, పిజికల్ సైన్స్, మాథమేటిక్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులతో 98 రోజుల పాటు టి-సాట్ విద్య, నిపుణ ఛానల్లతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్ లో ప్రసారాలు కొనసాగుతాయి. పోటీ పరీక్షలకు డిజిటల్ కంటెంట్ అందించేందుకు కృషి చేస్తున్న సీఈవో వేణుగోపాల్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎం.డి సాధిక్ పాల్గొన్నారు.

## తెలంగాణ టెట్ ప్రాథమిక 'కీ' విడుదల

మొదటిపేజీ తరువాయి..

పాఠశాల విద్యాశాఖ తెలిపింది. తెలంగాణ టెట్ పేపర్ 1, పేపర్ 2కు కలిపి దాదాపు 2.37లక్షల దరఖాస్తులు రాగా.. వీటిలో 71,670మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఉన్నారు. మరిన్ని వివరాలను టెట్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చని తెలిపింది.

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

హైదరాబాద్,జనవరి30(ప్రజాజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకొరకు ఇప్పటికే అడ్మిషన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆరవ తరగతినుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లకు పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి28 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు ఓబీసీలు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125 లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష రెండు దఫాలుగా నిర్వహిస్తారు. ఉదయం 10గంటల ఉంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరవ తరగతి విద్యార్థులకు, 7తరగతినుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967